సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...
శనివారం 5, ఏప్రిల్ 2025 8 పేజీలు




# మా రామయ్యకు సాయం అందించారు

- దళితవాడలోని రామయ్య దాతల కోసం ఎదురుచూపు..
- ఎవరికైనా కష్టం వస్తే రామచంద్ర ప్రభు అంటారు.. కానీ ఇక్కడ హరిజనవాడలో రామయ్య కైంకర్యాలకు కష్టంగా ఉంది అని ఓ రామదాసు అంటున్నాడు..



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: నిత్య కళ్యాణం పచ్చ తోరణంల వెలసిల్లుతున్న భద్రగిరి శ్రీరామచంద్రమూర్తి ఇక్కడ దళిత వాడలో మాత్రం దీప ధూప నైవేద్యాల కై ఎదురు చూస్తున్నారు.. ఇక్కడ దళితవాడలోని ప్రజలు తమ ఉడత భక్తి తో దాతల సహకారంతో స్వామివారిని అయితే ప్రతిష్టించి ఆలయ నిర్మాణం చేశారు. కానీ ఆయన కైంకర్యాల కై దాతలు సహకారం కోసం ఎదురుచూస్తున్నారు.

2లో




- దేశం మొత్తం మెచ్చుకునే విధంగా నవమి ఏర్పాట్లు ఉండాలి
- అధికారులు చిత్తశుద్ధితో పనిచేయాలి
- అధికారుల నిర్లక్ష్యం ధోరణి విడనాడాలి
- రాముడు పెండ్లికి వచ్చిన భక్తులు మెచ్చుకునే లాగా విధంగా ఉండాలి
- శ్రీరామనవమి ఏర్పాట్లపై ప్రత్యేక సమీక్ష సమావేశంలో మంత్రి తుమ్మల

# భద్రాద్రి రాముని పెండ్లి వేడుకల ఏర్పాట్లు ఘనంగా ఉండాలి

భద్రాచలం, సూర్య(మేజర్‌న్యూస్) - శ్రీ రాముడు నడయాడిన ప్రాంతం భద్రాచలం భారతదేశానికి తలమానికమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. ఈనెల 6వ తేదీన జరగబోయే రాముడు పెళ్లి వేడుకలకు దేశ విదేశాల నుంచి భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందని, భద్రాద్రి రాముని పెళ్లి వేడుకలు ను చూడడానికి రానున్న భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండ శ్రీరామనవమి ఏర్పాట్లు ఉండాలని, అధికారులు సమన్వయంతో విధులు నిర్వహించి నవ ఏర్పాట్లు ఉండాలని ఆయన అన్నారు..శుక్రవారం భద్రాచలంలోని సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం మహోత్సవాల నిర్వహణపై ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. 2వ పేజీలో...



# యాసంగిలోను సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తాం

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- 4 దశల్లో ఇందిరమ్మ ఇండ్ల సహాయం గ్రీన్ చానల్ ద్వారా విడుదల
- నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి



7లో



# రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి

రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

- 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా
- నూతన రేషన్ కార్డు దరఖాస్తుల ప్రక్రియను వేగవంతం చేయాలి
- సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సి.ఎస్.



7లో



- తీవ్ర గాలి బీభత్సానికి నేలకొరిగిన వరి
- మిరపకల్లాల్లోకి చేరిన వర్షపు నీరు
- గాలికి రాలిపడిన మామిడి కాయలు

# అకాల వర్షంతో రైతన్నలకు కష్టాలు



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) - మండలంలో గురువారం రాత్రి కురిసిన అకాల వర్షానికి రైతన్నలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొన్నారు. గాలి వానకు కంకులతో ఉన్న యాసంగి వరి చేలు నెలకొరిగాయి.కొందరు రైతులు ఒక్కసారి కూడా మిర్చి పంట కోతను మొదలుపెట్టలేదు.దింతో మిర్చి తోటలోని పంట రాలిపోయింది.కొన్ని చోట్ల మిర్చి కల్లాల్లో వర్షపు నీరు నిలిచింది. రైతన్నలు పండించిన మిర్చి పంటను వర్షానికి తడవకుండా కుప్పగా పేర్చి పరదాలు కప్పి జాగ్రత్త పరచారు.మండలంలోని పలు మామిడి తోటలో గాలి వానకు మామిడి కాయలు రాలి పడి దెబ్బతిన్నాయి.అకాల వర్షం తమను కోలుకోకుండా చేసిందని రైతన్నలు వాపోతున్నారు.

2లో



# బీసీ ఆధ్వర్యంలో భారీ అభినందన సభ

- 42 శాతం బీసీ రిజర్వేషన్ ఆమోదం అభినందనీయం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గా ప్రసాద్

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్): బి.సి.లకు 42 శాతం రిజర్వేషన్ ను కల్పించే బిల్లును ఆమోదం తెలిపినందుకు బి.సి ల ఆద్వర్యంలో భారీ అభినందన సభ ను నిర్వహించనున్నట్లు జిలా కాంగ్రెస్ అద్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ తెలిపారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు బీసీ మండల పట్టణ నియోజకవర్గస్థాయి నాయకులతో ఏర్పాటు చేసి న సమావేశంలోఓబిసి జిల్లా అద్యక్షులు వీరభద్రం మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీల పట్ల బీసీ నాయకుల పట్ల ఈ ప్రభుత్వం ఎంత ప్రాధాన్యతస్తుందో మొన్న జరిగిన అసెంబ్లీ సమావేశాల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ఆమోదింపజేసి పార్లమెంట్లో కూడా ఆమోదింప చేయాలని ఇక్కడ ఆమోదించిన పత్రాన్ని పార్లమెంటుకు పంపిన రాష్ట్ర ముఖ్యమంత్రి ఏనుముల రేవంత్ రెడ్డికి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లుకి, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి ,రాష్ట్ర మంత్రి మండలికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు .

2లో

# భద్రాద్రి రాముని పెండ్లి వేడుకల ఏర్పాట్లు ఘనంగా ఉండాలి



ఈ సందర్భంగామంత్రి ప్రసంగించారు. ఈనెల 6న జరగనున్న శ్రీరాముని పెళ్లి వేడుకలకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం తరఫున పట్టు వస్త్రాలు ముత్యాల తలంబ్రాలు స్వామివారికి తీసుకొని వస్తారని, జిల్లా యంత్రాంగం విధుల పట్ల బాధ్యతగా మంత్రి ఆదేశించారు. శ్రీరాముని పెళ్లికి రానున్న వివిఐపీలకు, వీఐపీలకు,రామ భక్తుల మనోబా వాలు దెబ్బతినకుండా భక్తులు మెచ్చే విధంగా అన్ని ఏర్పాట్లుఉండాలని అన్నారు.ఈనెల 06 వ తేదీన స్వామివారి కళ్యాణం ఉదయం 10:30 నుండి 12 గంటల 30 నిమిషాల వరకు జరుగుతుందని అలాగే 7వ తేదీన జరిగే పట్టాభిషేకం ఉదయం 10:30 గంటల నుండి 12:30 గంటల వరకు జరుగుతుందని ఆయన తెలిపారు. భక్తుల సౌకర్యార్థం స్వామి వారి కళ్యాణం టికెట్లు దేవస్థానం సి ఆర్ ఓ కార్యాలయం, భద్రాచలం ఆర్డీవో కార్యాలయంలో అందుబాటులో ఉంచాలని,స్వామివారి తలంబ్రాలు ఆన్లైన్లో కొనుగోలు కు ప్రత్యేకమైన యాప్ ద్వారా అందజేయడానికి చర్యలు చేపట్టేమని తెలిపారు. ప్రతి భక్తుడికి స్వామివారి తలంబ్రాలు, ప్రసాదాలు అందజేసే విధంగా ప్రత్యేక కౌంటర్లు, ఏర్పాటుతోపాటు అత్యవసర ప్రధమ చికిత్స కేంద్రాలు భక్తులకు అందుబాటులో ఉండే విధంగా హెల్త్ డిపార్ట్మెంట్ వారు ఏర్పాట్లు చేయాలని, ప్రభుత్వ ఆస్పత్రిలో 50 బెడ్లు, ప్రత్యేక వార్డుతో పాటు పర్ణశాలతో కలుపుకొని 13 మెడికల్ క్యాంపులు, నిర్వహించే బాధ్యత మెడికల్ ఆఫీసర్లు తీసుకోవాలని, మందుల కొరత లేకుండా మందులు అందుబాటులో ఉంచుకునే బాధ్యత మెడికల్ ఆఫీసర్ దే అని సూచించారు. కళ్యాణం చూడడానికి విచ్చేసిన భక్తులకు 26 సెక్టార్లు అధికారులు బాధ్యతగా విధులు అంకిత భావంతో నిర్వహించాలని, మంచినీరు, మజ్జిగ పాకెట్లు, సరఫరా సక్రమంగా జరగాలని, మంచినీళ్ల టాప్స్ ఏర్పాటు చేసి భక్తులకు సర్వంచ్ చేసే విధంగా ఇరిగేషన్ అధికారులు బాధ్యతగా పనిచేయాలని సూచించారు. భక్తులకు మంచినీరు సరఫరా ఇబ్బందులు లేకుండా డ్రమ్ములు ఏర్పాటు చేసి గ్రామపంచాయతీ ద్వారా మంచినీటి సౌకర్యం ఏర్పాట్లు చేయాలని,శానిటేషన్ పరంగా గ్రామపంచాయతీ ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని పంచాయతీ యువ శ్రీనివాస్ కు ఆదేశించారు.కరకట్ట ప్రదేశం నుండి కళ్యాణం జరుగు నిధుల స్టేడియం, దేవాలయం పట్టణ పరిసర ప్రాంతాలలో ఎప్పటికప్పుడు శుభ్రం చేసే విధంగా 35 చోట్ల 350 మంది గ్రామపంచాయతీ లేబర్ ను అందుబాటులో వచ్చే విధంగా చర్యలు చేపట్టాలని తెలిపారు.భక్తులకు స్వామివారి తలంబ్రాలు అందే విధముగా 80 కౌంటర్లు, లడ్డూలు సరఫరాకు 19 కౌంటర్లు, ప్రతిరోజు లక్షన్నర లడ్లు, భక్తులకు అందుబాటులో ఉండాలని, ఈ భారీ సంఖ్యలో భక్తులు వచ్చే అవకాశం ఉంది. కనుక భక్తులకు తలంబ్రాలు కొరత లేకుండా 200 క్వింటాళ్లు రోటితో వలసిన తలంబ్రాలు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. రాముడి పెళ్లికి తెలంగాణ సీఎం రాకతో బిపిఎల్ లో మూడు చోట్ల హెలిపాడ్లతోపాటు అదనంగా టొబాకో బోర్డులో కూడా హెలిప్యాడ్ సిద్ధంగా ఉండే విధంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు మంత్రి తెలిపారు. భ సారపాక నుండి కళ్యాణ మండపం వరకు ఏమైనా మరమ్మతులు ఉంటే రోడ్లు మరమ్మత్తులు వెంటనే చేయాలనిఆదేశించారు.రోడ్లన్నీ పరిశుభ్రంగా ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలని ఆర్ అండ్ బి అధికారులకు ఆదేశించారు. కరెంట్ అవసరతను బట్టి 500 కెపాసిటీ గల కెవి టు జనరేటర్ అందుబాటులోఉండే విధంగా విద్యుత్ అధికారులు చర్యలు చేపట్టాలని తెలిపారు.భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా భారీ కేడింగ్ ఏర్పాటు చేయాలని, రిస్క్ బోట్లు, గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచుకోవాలి , స్త్రీలు బట్టలు మార్చుకునే షెల్టర్లు ఏర్పాటు చేయాలని, పర్ణశాలలో కూడా భద్రాచలంలో చేసిన విధంగా అన్ని ఏర్పాట్లు చేయాలని ఇరిగేషన్ శాఖ వారికి ఆదేశించారు. టిఎస్ఆర్టిసి ద్వారా భక్తులకు ఉదయం నుంచే కళ్యాణమండపం చేర్చే విధంగా బస్సులు నడిపించాలని భద్రాచలం ఆర్టిసి డిఎంకు ఆదేశించారు.భద్రాచలంకు వచ్చే ప్రతి వాహనమును క్షుణ్ణంగా పరిశీలించాలని ఎక్సైజ్ శాఖ పోలీస్ శాఖకు ఆదేశించారు. భద్రాచలంకు వచ్చే భక్తులు హెూటల్లో రోడ్ల పైన దొరికే తినుబండారాల విషయంలో బాధ్యతగా ఫుడ్ ఇన్ స్పెక్టర్ పరిశీలించాలని అగ్నిమాపక శాఖ ద్వారా ఫైర్ ఇంజన్లు కళ్యాణ మండపం కూడళ్లలో అందుబాటులో ఉండాలని ఫైర్ అధికారికి ఆదేశించారు. రాముని పెళ్లి వేడుకలు తిలకించడానికి వివిధ ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు సరైన సమాచారం అందించడానికి సమాచార కేంద్రాలు ఏర్పాటు చేయాలని అన్నారు.శ్రీరామనవమి మహెూత్సవాలు ఘనముగా జరుగుటకు అధికారులు సమీష్టంగా పనిచేయాలని మంత్రి ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అటవీ అభివృద్ధి సహకార సంస్థ చైర్మన్ పోదాం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ పీవో బి, రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, అదనపు కలెక్టర్ వేణుగోపాల్, ఏఎస్పి విక్రాంత్ కుమార్ సింగ్, ఆర్డీవో దామోదర్ రావు, ఈవో రమాదేవి వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా రామయ్యకు సాయం అందించారు

మొదటి పేజీ తరువాయి

వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని పాత హరిజనవాడ లో ఇక్కడి ప్రజలందరికీ శ్రీరాముని గుడి నిర్మించాలని ఇక్కడి రామదాసు అలియాస్ తుకారం 2012 నుంచి ఎంతో శ్రమించి పోరాడి ఇక్కడి ప్రజలు దాతల సహకారంతో 2020 లో శ్రీరాముని గుడి నిర్మించారు. కానీ ఇప్పుడు ఆ జగదభిరామునికి నిత్య పూజల కై దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నారు. రెక్క ఆడితే కానీ డొక్కాడని ఇక్కడి దళితవాడ ప్రజలు ఉడతా భక్తిగా తమ కు తోచిన విధంగా తలా చేయి వేసి ఇప్పటివరకు నడిపిస్తున్నారు. స్వామివారికి ఎలాగైనా నిత్యం దీప దూప నైవేద్యాలకు టీటీడీ తరఫునుంచి కానీ ఎవరైనా దాతల సహకారం గాని అందిస్తే మా రామయ్య కు మేలు చేసిన వారవుతారని వారు వేడుకుంటున్నారు. దాతలు ఎవరైనా ఈ నెంబర్కు సంప్రదించగలరు. 9390920347.

# బీసీ ఆధ్వర్యంలో భారీ అభినందన సభ



మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా బీసీల పట్ల రాష్ట్ర ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ప్రాధాన్యత ఇది మరవలేనిది ఇది చరిత్రలో నిలిచిపోయే విషయం ఈరోజు బీసీలు తలెత్తుకు తిరిగేలాగా 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన తీరు బీసీ నాయకులుగా మేము హర్షిస్తున్నాం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రత్యేకమైన కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలుపుకుంటూ జిల్లాలోని ఓ బి సి కాంగ్రెస్ ఆధ్వర్యంలో అభినందన సభ ఏర్పాటు చేయుటకు ఈరోజు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు జిల్లా పట్టణ మండల బ్లాక్ ఓ బి సి కాంగ్రెస్ నాయకులతో సమావేశం ఏర్పాటు చేసి సభ గురించి సన్నాహక సమావేశాలను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ టిపిసిసి ఉపాధ్యక్షులు నూతి సత్యనారాయణ, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు లు హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రానున్న కొద్ది రోజులలో మన జిల్లాలో రాష్ట్ర ప్రభుత్వానికి ధన్యవాదాలు తెలుపుతూ బీసీ ల సభను జయప్రదం చేయాలని అందుకు సమిష్టిగా భారీ జనసమీకరణ చేయాలని బ్లాక్, మండల, పట్టణ మండల ఓబీసీ సెల్ అద్యక్షులకు దిశా నిర్దేశం చేసినారు.దేశంలో ఎక్కడ లేని విధంగా మన రాష్ట్రంలో కులగణన చేపట్టి బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ను అమలు చేయాలని అసెంబ్లీ లో తీర్మానించినించటం అభినంద నీయమన్నారు.

# ఓణీల అలంకరణ వేడుకలా కాంగ్రెస్ నేత లేళ్ల వెంకటరెడ్డి



**జూలూరుపాడు, సూర్య(మేజర్న్యూస్) -** మండలంలోని అనంతరం గ్రామానికి చెందిన ఉసికెల నాగేశ్వరరావు సరస్వతి కుమార్తెల ఓణి అలంకరణ వేడుక శుక్రవారం స్థానిక ఎల్లంకి ఫంక్షన్ హాల్ లో జరిగింది.ఈ వేడుకకుముఖ్య అతిధిగా ఉమ్మడి ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ జిల్లా సీనియర్ నాయకులు లేళ్ల వెంకటరెడ్డి హాజరైయ్యారు.చిన్నారులు నవ్య రమ్య సాయి, తేజశ్విని లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్, మాజీ ఎంపీటీసీ దుద్దుకూరు మధుసూదన్ రావు, ఓబిసి మండల అధ్యక్షుడు ఆర్కే నాయుడు, దుద్దుకూరు నరసింహారావు, సిరంశెట్టి భూపతిరావు, చలమల నరసింహారావు, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ ప్రజలకు నీటి సమస్యలు లేకుండా చర్యలు






నియోజకవర్గంలో 6.75 కోట్లు వెచ్చించి నీటి సమస్యను తీర్చాం

అశ్వారావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) -** నియోజకవర్గంలో ఎక్కడా కూడా నీటి సమస్యలు తలెత్తకుండా పటిష్ట చర్యలు చేపడుతున్నామని అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ నగర్ లో మంచినీటి సమస్యతో బాధపడుతున్నామని రెండు రోజుల క్రితం గ్రామానికి వచ్చిన శాసనసభ్యుడి దృష్టికి స్థానికులు తీసుకెళ్లారు. వెంటనే స్పందించిన ఆయన ఆర్డబ్ల్యుఎస్ అధికారులతో మాట్లాడి కాలనీలో నీటి సమస్య తలెత్తకుండా చూడాలన్నారు. అవసరమైతే మంచినీటి బోరును వెంటనే వేయాలని ఆదేశించారు. అందులో భాగంగా నేడు అంబేద్కర్ కాలనీలో మంచినీటి బోరుకు అధికారులు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి శాసనసభ్యులు పాల్గొని మంచి నీటి బోరుకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎండాకాలంలో నియోజకవర్గంలోని ఏ గ్రామంలో కూడా మంచినీటి సమస్య తెలెత్తకుండా ఇప్పటివరకు నియోజకవర్గంలో 6.75 కోట్ల రూపాయలు మంచినీటి అవసరాల కోసం మంజూరు చేయడం జరిగిందన్నారు. అలాగే ఏదైనా గ్రామంలో మంచినీటి సౌకర్యం లేనట్లయితే పక్కనే వ్యవసాయ భూముల్లో ఉండే రైతుల మోటార్ల నుంచి మంచినీటిని ప్రజలకు అందించాలన్నారు. దీనికి అవసరమైతే ఆ రైతుకు ప్రతి నెల రూ 5000 లు అందించడం జరుగుతుందన్నారు. నీటి సమస్య ఎక్కడున్న ప్రజలు నేరుగా తన దృష్టికి, లేదా గ్రామపంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకువస్తే వెంటనే సమస్య పరిష్కారం చేస్తానన్నారు. నియోజకవర్గంలో ఎక్కడ కూడా మంచి నీటి సమస్య లేకుండా చూడడమే తన కర్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు సమన్వయ సమితి మాజీ అధ్యక్షులు అంకిరెడ్డి కృష్ణారెడ్డి, మండల అధ్యక్షుడు దారం గోవింద్ రెడ్డి, జిల్లా నాయకులు మాలోత్ బోజ్యా నాయక్, సారెపల్లి శేఖర్, బడుగు శంకర్, సంక శంకర్, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు కేశబోయిన నరసింహారావు, నియోజకవర్గ సేవాదళ్ ప్రధాన కార్యదర్శి ఫజల్ బక్షి, మండల యువజన అధ్యక్షుడు చిన్నంశెట్టి మహేష్, అంతటి రామకృష్ణ, కీసరి కిరణ్ రెడ్డి, బడుగు కృష్ణవేణి, రుక్మిణి, చాపలమడుగు రాములు, తదితరులు పాల్గొన్నారు.

# సీఎంఓను సన్మానించిన మాదిగ సంక్షేమసంఘం జిల్లా నాయకులు



**కొత్తగూడెం అర్బన్, సూర్య (మేజర్ న్యూస్)-** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం కొత్తగూడెంలోని సింగరేణి ప్రధాన ఆసుపత్రిలో నూతనంగా బాధ్యతలు స్వీకరించిన చీఫ్ మెడికల్ ఆఫీసర్(సీఎంవో) ఆర్.కిరణ్ రాజ్ కుమార్ ని సంక్షేమసంఘం జిల్లా నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చం ఇచ్చి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంక్షేమ సంఘం(అంబేద్కర్ భవన్) జిల్లా అధ్యక్షులు కొయ్యడ వెంకన్న, జిల్లా కార్యదర్శి సామర్ల సమ్మయ్య, జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి బరిగెల భూపేష్ కుమార్, జిల్లా నాయకులు మాతంగి లింగయ్య, మాటేటి గోపాల్, కొత్తూరు మదనయ్య, ఇండిగపల్లి శంకర్, తిప్పారపు ఎల్లయ్య, మాటేటి అంజయ్య ,తదితరులు పాల్గొన్నారు.

## జగదాంబ సెంటర్ రామాలయంలో ఘనంగా ప్రారంభమైన శ్రీరామనవమి వేడుకలు







**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** స్థానిక జగదంబ సెంటర్ లోని శ్రీ రామాలయంలో శ్రీరామనవమి వేడుకలు శుక్రవారం ఉదయం పసుపు దంపుడు కార్యక్రమంతో ఘనంగా ప్రారంభమయ్యాయి. అదే రోజు సాయంత్రం గోటి తలంబ్రాల శోభాయాత్ర , శనివారం ఉదయం గణపతి పూజ, పుణ్యాహవాచనం, శ్రీరామచంద్ర స్వామివారి విశేష అభిషేకములు, గణపతి, లక్ష్మీ గణపతి, సుదర్శన రుద్ర, నవగ్రహవాహనములు సాయంత్రం మంగళ స్నానాలు, ఆదివారం ఉదయం 11 గంటలకు శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అశేష భక్తజనుల సమక్షంలో జరుగుతుందని తెలిపారు. కాగా సీతారాముల కల్యాణ వేడుకలకు సంబంధించిన పనులను కమిటీ సభ్యులు వేగవంతంగా నిర్వహిస్తున్నారు. ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దాలన్న సంకల్పంతో ఆలయ పుహితులు శ్రీమాన్ ఆచార్య ఈదులవాడ సంతోష్ శర్మ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఆలయ కమిటీ అధ్యక్షులు భోగ నందకిషోర్, కమిటీ సభ్యులు శేషగాని రంగయ్య, కొంటు నాగేశ్వరరావు, శనిగారపు లక్ష్మణ్, నాగిరెడ్డి, వెంకట్రావు, సైదులు, బెడదం శ్రీను, రాందాస్, శనగరపు శ్రీనివాస్, పూర్ణ టైలర్, నూకల వెంకటేశ్వర్లు, అఖిల్, గవ్వల శ్రీకాంత్ తదితరులు స్వామివారి కల్యాణ మహోత్సవ పనుల్లో నిమగ్నమై ఉన్నారు. సీతారాముల పరిణయం రోజున వధూవరులకు కావలసిన ఆభరణాలను, పట్టు వస్త్రాలను భక్తజనుల సహకారంతో సిద్ధం చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వస్తారు కాబట్టి ఆలయం చుట్టూ చలువ పందిర్లు, తగడానికి మంచినీల్లు, బెల్లం పానకం తదితర సౌకర్యాలను కల్పించనున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. కావున సీతారాముల కల్యాణాన్ని తిలకించడానికి అధిక సంఖ్యలో భక్తజనులు హాజరై తీర్థ ప్రసాదాలతో పాటు అన్నప్రసాదాన్ని కూడా స్వీకరించ వలసిందిగా కమిటీ సభ్యులు కోరారు. అదేరోజు కళ్యాణం అనంతరం సాయంత్రం పల్లకి సేవ (సీతారాముల ఊరేగింపు)కార్యక్రమం ఉంటుందని,వార్డులోని యువకులు, మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొనాలని కమిటీ వారు కోరారు.

## కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను గ్యారంటీగా అమలు చేయాలి






### సిపిఎం రాష్ట్ర నాయకులు ఏజె రమేష్

**ఇల్లందుటౌన్, సూర్య(మేజర్న్యూస్)-** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చే ముందు అనేక హామీలను గుప్పించిన రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రకటించి ప్రజా పాలనలు నిర్వహించడం జరిగింది. ఈ ఆరు గ్యారంటీ లతో పాటు, ఇతర సంక్షేమ పథకాలు, స్థానిక సమస్యలపై సిపిఎం ఆధ్వర్యంలో సమస్యల అధ్యయన యాత్రను నిర్వహిస్తున్నామని దీనిని జయప్రదం చేయాలనీ సిపిఎం రాష్ట్ర నాయకులు ఏజె రమేష్ పిలుపునిచ్చారు. ఇల్లందులో ఏలూరి భవన్‌లో సిపిఎం మండల పార్టీ సభ్యుల మండల స్థాయి వర్క్ షాప్ తాళ్లూరి కృష్ణ అధ్యక్షతన జరిగింది. ఈ వర్క్ షాప్‌ను ఉద్దేశించి వారు మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈఅధ్యయన యాత్రలు జరుగుతున్నాయని అందులో భాగంగానే ఇల్లందు మండలంలో ఉన్న వార్డు, గ్రామాల్లో ఈ యాత్రలు జరుగుతాయని ఈ సందర్భంగా ఇంటింటికి సిపిఎం పార్టీ నాయకులు వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై సర్వేలు నిర్వహిస్తామని అన్నారు. గడచిన ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలు అమలు తీరుపై సర్వే అనంతరం రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యాచరణ ఉంటుందని ప్రజలందరూ దీనిలో భాగస్వాములు కావాలని కోరారు. ఇక కాంగ్రెస్ ప్రభుత్వనికి ఉద్యమ సెగలు తగిలే కాలం అని హెచ్చరించారు. ఈ వర్క్ షాప్‌లో జిల్లా కమిటీ సభ్యులు అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, తాళ్లూరి కృష్ణ, మన్నెం మోహన్ రావు, సుల్తానా, మాదారపు వెంకటేశ్వర్లు, ఆలేటి సంధ్య,సర్వన్, మరియా,వెంకటమ్మ, సత్యనారాయణ కోరి,వజ్జ సురేష్,వెంకన్న, సుజాత, సంతోష, తదితరులు పాల్గొన్నారు.

# అక్రమ కేసులు ఎత్తివేయాలి




### బీజేపీ రాష్ట్ర నాయకులు కుంజా ధర్మ, జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్..

**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ ములుగు జిల్లా వెంకటాపురం మండల బీజేపీ అధ్యక్షులు రాజశేఖ రు పై నమోదు చేసిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బీజేపీ రాష్ట్ర నాయకులు కుంజా ధర్మ, జిల్లా అధ్యక్షులు బైరెడ్డి ప్రభాకర్ రెడ్డి డిమాండ్ చేసారు. బుధవారం భద్రాచలం పట్టణంలోని మాజీ జడ్పిటిసి, బిజెపి రాష్ట్ర నాయకులు కుంజా ధర్మా, ఇంటి ఆవరణలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో వారు మాట్లాడారు. అన్యాయంగా రాజశేఖర్ పై పోలీసులు పెట్టిన కేసులు నాటకీయం పరిణామాల మధ్య కొందరు వ్యక్తులు కావాలని అన్యాయంగా కేసులో ఇరికించారని,దీనిని తీవ్రంగా ఖండిస్తున్నట్లు ఆయన మీడియాకు తెలిపారు.మార్చి 30న వెంకటాపురం మండలం, చిరుతపల్లి గ్రామంలో రైతుల ఆత్మహత్యలతో మొదలయిన, నకిలీ విత్తనాలకు వ్యతిరేఖంగా జరుగుతున్న పోరాటాన్ని ప్రక్కదారి పట్టించేలా, ఆ పోరాటాన్ని ముందుండి నడిపిస్తున్న తమ బీజేపీ నాయకుని మీద అవినీతి కాంగ్రెస్ నాయకుల అండతో, పోలీసులు కనీస విచారణ జరపకుండా, అక్రమంగా ఫోక్సో చట్టం కేసు నమోదు చేసి పోరాటాన్ని అణగ తొక్కే ప్రయత్నాలను తాము తీవ్రంగా వ్యతిరేకిస్తున్నామని వారు తెలిపారు. నేపథ్యంలో ఆదివాసీ రైతుల ఆత్మహత్యల సంఘటనపై విచారణకు జాతీయ ఎస్టీ కమీషన్ సభ్యులు జాటోత్ హుస్సేన్ నాయక్ విచ్చేస్తున్న సందర్భంగా ముందే సదరు నాయకులు పోరాటాన్ని నీరు కార్చి, నకిలీ విత్తనాలను అమ్మే వ్యాపారులను కాపాడే ప్రయత్నం చేస్తున్నారని వారు ధ్వజమెత్తారు.జరిగిన సంఘటనపై పోలీసులు ఉన్నతాధికారులు సమగ్ర విచారణ జరిపి, రాజశేఖర్ పై అక్రమంగా పెట్టిన కేసులను ఎత్తివేయాలని, రైతులకు ఎక్స్-గ్రేషియా చెల్లించాలని, నాసిరకం విత్తనాలను అమ్మే వ్యాపారులపై, కంపెనీలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు బాలు నాయక్, గిరిజన మోర్చా రాష్ట్ర కార్యదర్శి భూక్యా రవి నాయక్, జిల్లా ప్రధాన కార్యదర్శి చింతలచెర్వు శ్రీనివాస్, జిల్లా ఉపాధ్యక్షులు పసుమర్తి సతీష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ నిడదవోలు నాగబాబు, మండల అధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్ మరియు బీజేపీ నాయకులు కన్నెధార వరప్రసాద్, ములిశెట్టి రామ్మోహన్ రావు, చెల్లుబోయిన వెంకన్న, అల్లాడి వెంకటేశ్వర్లు, పిసి కేశవ్, శ్రీనివాస్ గౌడ్, కె ముక్తేశ్వరరావు, నిఖిల్, కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రం ఎదుట మహిళల ఆందోళన



**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -** అంగన్వాడీ ఆయా విధులకు హాజరు కాకుండానే యాప్ ద్వారా హాజరు వేయడాన్ని వ్యతిరేకిస్తూ అంగన్వాడి 2 సెంటర్ వద్ద జూలూరుపాడు మహిళలు శుక్రవారం ఆందోళన నిర్వహించారు. జూలూరుపాడు కోయ కాలనీకి చెందిన గిరిజన మహిళలు అంగన్వాడి కేంద్రం ఎదుట ధర్నా చేపట్టారు.ఇటీవల వెంగన్నపాలెం అంగన్వాడి 2 సెంటర్ లో విధులు నిర్వహిస్తున్న వరలక్ష్మిని అక్రమంగా జూలూరుపాడు అంగన్వాడీ కేంద్రం 4 కు బదిలీ చేయడం వివాదాస్పదంగా మారింది.ఈ బదిలీ విషయంపై గత వారం క్రితం గ్రామ మహిళలు జూలూరుపాడు అంగన్వాడి సెంటర్ 3 వద్ద సమావేశం జరుగుతున్న సమయంలో నిరసన చేపట్టిన విషయం విధితమే.బదిలీ వ్యవహారం పై సమగ్ర విచారణ జరుపుతామని సిడిపిఓ సలోమి హామీ మేరకు మహిళలు ఆందోళన విరమించారు.ఆ వివాదం పరిష్కారం జరగకముందే అంగన్వాడి 4 సెంటర్లో వరలక్ష్మి విధులు నిర్వహిస్తున్నట్లు ఇంచార్జి టీచర్ హాజరు ఎలా వేస్తారని మహిళలు ప్రశ్నించారు.అంగన్వాడీ సెంటర్ 4 కు ఇంచార్జ్ టీచరుగా విధులు నిర్వహిస్తున్న నీల ను మహిళలు నిలదీశారు.ఈ విషయంపై సిడిపిఓ సలోమిని మహిళలు ఫోన్ ద్వారా వివరణ కోరగా ఈ విషయాన్ని ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలి

### ఆత్మ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీరా బావ్ సింగ్



**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)-** అకాల వర్షాలకు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని ఆత్మ కమిటీ మాజీ చైర్మన్, ఇల్లందు మండల బిఆర్ఎస్ మాజీ అధ్యక్షులు అజ్మీరా భావ్ సింగ్ నాయక్ డిమాండ్ చేశారు.ఇల్లందు మండల పరిధిలోని కొమరారం, పోలారం,ఎర్రబోడు, ధర్మారం తండా.. మరియు మండల పరిధిలోని ఇతర ప్రాంతాలలో అకాల వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను తక్షణమే వ్యవసాయశాఖ అధికారులు సందర్శించి తడిసిన వరి,మొక్కజొన్న, మిర్చి తదితర పంటలను ప్రభుత్వ అధికారులు చొరవ తీసుకొని వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.అంతే కాకుండా గత బిఆర్ఎస్ ప్రభుత్వం పంటలకు గిట్టుబాటు ధర కల్పిస్తూ ఎప్పటికప్పుడు అధికారులను పర్యవేక్షించమని చెప్తూ ప్రకృతి వైపరీత్యాలు వచ్చినప్పుడు ప్రభుత్వమే ఆదుకునేలా ముందడుగు వేసేది కానీ ఇప్పుడున్న ఈ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల కష్టాలను గాలికి వదిలేసి రైతుల ఉసురు తీసుకుంటుందని బావ్ సింగ్ నాయక్ విమర్శించారు.

## రోడ్డు ప్రమాదంలో దమ్మపేట యువకుడు దుర్మరణం



**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -** పట్వారి గూడెం పరిసర ప్రాంతాలలో కూలి పనికి వెళ్లి తిరుగు ప్రయాణంలో దమ్మపేటకు వస్తున్న యువకుడు శుక్రవారం రోడ్డు ప్రమాదంలో దుర్మరణం చెందడంతో యువకుడి కుటుంబంలో రోదనలతో మిన్నంటాయి. వివరాల్లోకి వెళితే దమ్మపేట అర్బన్ కాలనీకి చెందిన గాజుబోయిన ప్రశాంత్ కుమార్ (24) సంవత్సరాలు కూలి పని ముగించుకొని ఇంటికి వస్తుండగా పాల్వంచ వైపు వెళుతున్న లారీ ఢీకొట్టడంతో ప్రశాంత్ అక్కడికక్కడే మృతి చెందాడని స్థానిక ఎస్సై సాయి కిషోర్ రెడ్డి తెలిపారు. యువకుడిని ఢీ కొట్టి పరార్ అవుతున్న లారీని ములకలపల్లి పోలీసులకు సమాచారం ఇవ్వడంతో లారీ డ్రైవర్ ని అదుపులోకి తీసుకున్నట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలోనే కేసును దర్యాప్తు చేసి కేసు నమోదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

## గొర్రెగుట్ట కోదండ రామాలయ కమిటీ సభ్యులను అభినందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు



**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్) -** మండల పరిధిలోని గొర్రెగుట్ట గ్రామంలో శుక్రవారం అత్యంత వైభవంగా జరిగిన కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం ఆలయ కమిటీ సభ్యులను ఆయన అభినందించారు. మారుమూల గ్రామం అయినప్పటికీ అందరి సహకారం తీసుకొని ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్న తీరుపై ఆయన సంతోష వ్యక్తం చేశారు. ముఖ్యంగా గ్రామంలో ఉన్న యువకులందరూ ఆలయానికి విచ్చేసిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని సౌకర్యాలను గ్రామ యువకులు సమకూర్చే దిశలో కష్టించిన యువకులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు జారె ఆదినారాయణ, జిల్లా సీనియర్ రాజకీయ నాయకులు, మాజీ జడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు.

## పంచాయతీ కార్మికులకు మల్టీ పర్పస్ విధానాన్ని రద్దు చేయాలి



జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) – మండలంలోని పడమట నర్సాపురం గ్రామంలో శుక్రవారం పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా కోశాధికారి ధన్వంతరావు ఆధ్వర్యంలో మండల జనరల్ బాడీ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి టియుసిఐ అనుబంధం తెలంగాణ ప్రగతిశీల గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదులాపురం గోపాలరావు పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12,769 గ్రామపంచాయతీల్లో పంచాయితీ పనిచేస్తున్నారని,కార్మికులకు మల్టీపర్పస్ విధానంలో పనిచేస్తున్నారని,మల్టీపర్పస్ విధానంతో కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారన్నారు. వారికి నెలకు రూ 9500 లు వేతనంగా ఇస్తున్నారని తెలిపారు. చాలీచాలని జీతాలతో పంచాయితీ కార్మికుల కుటుంబాలు గడిచే పరిస్థితులు లేవన్నారు. గత భరాస,నేటి కాంగ్రెస్ ప్రభుత్వాలు కార్మికులకు తక్కువ వేతనాలు ఇచ్చి గ్రామ పంచాయితీ కార్మికుల శ్రమను దోచుకుంటున్నారని విమర్శించారు. ప్రభుత్వం వెంటనే మల్టీపర్పస్ విధానాన్ని రద్దుచేసి పంచాయితీ కార్మికుల వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పిస్తూ, ప్రమాద బీమా ని వర్తింపచేయాలని కోరారు. ఈ సమావేశంలో టియుసిఐ ఏరియా ఉపాధ్యక్షులు రాయల సిద్ధు,నాగు,యూనియన్ మండల నాయకులు వినోద్, రజిని, నరసింహారావు, రాంబాబు, వెంకటేష్, ఈరు, మురళి, సురేష్, సంజీవరావు, సేవ్య, నవీన్, రామకృష్ణ, నరసింహారావు, రాంబాబు, సుజాత, కళావతి, పరాంగిణి తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరూ సద్వినియోగపరచుకోవాలి

**జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**



కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్) – జిల్లాలోని బీసీ, ఎంబీసీ, బీసీ ఫెడరేషన్, (ఈ బి సి, ఈ డబ్ల్యు ఎస్) నిరుద్యోగులైన యువతీ, యువకులు రాజీవ్ యువ వికాసం పథకానికి వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పథకమునకు బీసీ, ఎంబీసీ(సంచార జాతుల వారు) బీసీ, ఫెడరేషన్ (రజక, నాయి బ్రాహ్మణ, వడ్డెర, బట్రాజు, కృష్ణ బలిజ, పూసల సగర, ఉప్పర, వాల్మీకి, బోయ, కుమ్మరి, శాలివాహన, విశ్వబ్రాహ్మణ, మేదర, కల్లుగీత కార్మికులు, గంగపుత్ర, పెరిక, పద్మశాలి, మేర, ముదిరాజ్, మున్నూరుకాపు, యాదవ, లింగాయత్) కులాలకు చెందిన వారు అర్హులని, రాజీవ్ యువ వికాసం ద్వారా యువతీ, యువకులు ఆర్థిక అభివృద్ధి, స్వయం ఉపాధిని పెంపొందించుకునే లక్ష్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టిందని అందుకు ఈ కులాల వారు వెబ్సైట్ ద్వారా దరఖాస్తులు చేసుకోవాలన్నారు. ఈ పథకమునకు దరఖాస్తులు చేసుకొని అభ్యర్థుల వయస్సు 21 సంవత్సరంల నుండి 55 సంవత్సరంల వరకు (వ్యవసాయ సంబంధ వృత్తులకు 60 సంవత్సరములు) జులై 1 నుండి, 2025 నాటి వరకు) నిండి ఉండాలని, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత తీసుకున్న కుల ధ్రువీకరణ పత్రము, ఆదాయ ధ్రువీకరణ పత్రము (గ్రామీణ ప్రాంతం వారికి రూ.1,లక్ష 50,వేలు,పట్టణ ప్రాంతం వారికి రూ.2లక్షలు ఉండాలని, ఒక కుటుంబంలో ఒకరు మాత్రమే అర్హులని తెలిపారు. దివ్యాంగులకు సదరం ధ్రువీకరణ పత్రము జత పరచాలని, వ్యవసాయ ఆధారిత వృత్తులకు పట్టేదారు పాసుపుస్తకం జత చేయాలని, ట్రాన్స్పోర్ట్ సెక్టార్ (ఆటో, అప్పి ఆటో) వారు పర్మినెంట్ లైసెన్స్ జతపరచాలని, అలాగే దరఖాస్తు తో పాటు ఆధార్ కార్డు, కులం, ఆదాయ దృవీకరణ పత్రములు, పాస్పోర్ట్ సైజ్ ఫోటో, పాన్ కార్డు జత చేసి ఈ నెల 14 వ తారీఖు వరకు ఆన్లైన్ వెబ్సైట్ ద్వారా దరఖాస్తులుకొని, గ్రామీణ ప్రాంతం వారైతే మండల ప్రజాపరిషత్ అభివృద్ధి కార్యాలయంలోనూ, పట్టణ ప్రాంతం వారు అయితే మున్సిపాలిటీ కార్యాలయంలోనూ దరఖాస్తులను సమర్పించాలని అన్నారు. కావున ఈ సదవకాశాన్ని నిరుద్యోగ వెనుకబడిన తరగతుల యువతి, యువకులు వినియోగించుకోవాలని ఆయన కోరారు.

## కోదండ రామాలయం ప్రతిష్ట మహోత్సవంలో పాల్గొన్న తాటి



దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)– మండలపరిధిలోని గొర్రెగుట్ట గ్రామంలో కోదండ రామాలయం ప్రతిష్ట మహోత్సవంలో బూర్గంపహాడ్, అశ్వారావుపేట మాజీ ఎమ్మెల్యే తెలంగాణ రాష్ట్ర మాజీ ట్రైకర్ చైర్మన్ తాటి వెంకటేశ్వర్లు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామి వారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు.

## ముగిసిన పాల్వంచ ఉగాది సంబరాలు















**ఆకట్టుకున్న కళాకారుల సాంస్కృతిక ప్రదర్శనలు**

**ఉభయ రాష్ట్రాల కవిత పోటీల కవులకు ఘన సన్మానం**


పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)– పాల్వంచ కళాపరిషత్ ఆధ్వర్యంలో గత 22 సంవత్సరాలుగా జరుగుతున్న ఉగాది ఉత్సవాలు 4 రోజులపాటు ఘనంగా జరిగాయి. మార్చి 30వ తేదీన ప్రారంభమైన ఉగాది సంబరాలు ఏప్రిల్ 2వ తేదీన విజయవంతంగా ముగిసాయి. ఈ వేడుకలలో కొత్తగూడెం నియోజకవర్గం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ముఖ్యఅతిథిగా పాల్గొని వేడుకలను ప్రారంభించారు. కళాపరిషత్ గౌరవ అధ్యక్షులు డాక్టర్ బిక్కసాని సుధాకర్ రావు అధ్యక్షతన సభా కార్యక్రమం జరిగింది.

**కె దేవేంద్రకు పాల్వంచ ఉగాది పురస్కారం**

ఈ వేడుకల్లో ప్రభుత్వ నంది అవార్డు గ్రహీత, నాటక రచయిత విమర్శకులు, కే దేవేంద్రకు పాల్వంచ కళాపరిషత్ ఉగాది పురస్కారాన్ని అందజేశారు. గతంలో ఈ పురస్కారాన్ని ప్రముఖ కవి అందెశ్రీ గోరటి వెంకన్న, దేశపతి శ్రీనివాస్, జయరాజ్, శ్రీరామ్ శెట్టి కాంతారావు, దిలావర్ తదితరులు పొందారు. కవితా పోటీలకు 56 మంది కవులు తమ రచనలను ఆర్టిఫిషియల్ ఇంటిలిజెంట్ జాతీయవాదం పరిణామాలపై కవితలను పంపారు. ఈ పోటీలలో వరంగల్ కు చెందిన డాక్టర్ మామిడాల శైలజ ప్రథమ, శ్రీకాకుళానికి చెందిన కుప్పిరి వెంకట రాజారావు ద్వితీయ, మంచిర్యాలకు చెందిన పెద్ది భరత్ తృతీయ బహుమతులను పొందారు. ఈ సందర్భంగా కలకోట డప్పుల నృత్యం, జీరా లక్ష్మీ కోలాట బృందం ప్రహ్లాద పట్టాభిషేకం నృత్య నాటిక,శ్యామ్ మాస్టర్ జానపద నృత్యాలు, రమాదేవి బృందం చే నిర్వహించిన కూచిపూడి నాట్యం, ఖమ్మం కామెడీ కింగ్స్ హాస్యవల్లరి ప్రేక్షకులను బాగా ఆకట్టుకున్నాయి. పమ్మి రవి బృందం ధూమ్ ధామ్ సత్తుపల్లి కళాకారుల ఇల్లందు ఈటీవీ డాన్స్ ప్రదర్శనలు ప్రతిరోజు ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో అతిథులుగా ఎస్.కె షాబీర్ పాషా, నాగ సీతారాములు, డీసీఎంఎస్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు, కె సిద్ధార్థ రెడ్డి, పాకాల పాటి రోశయ్య చౌదరి, కళా పరిషత్ అధ్యక్షులు మంతపురి రాజు గౌడ్, ప్రధాన కార్యదర్శి వేముల కొండలరావు, ఉపాధ్యక్షులు డాక్టర్ నామ బుచ్చయ్య కోశాధికారి లింగమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని పకడ్బందీగా అమలు చేయాలి





**రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి**

కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)– సన్న బియ్యం పథకాన్ని ఏలాంటి అవకతవకలు లేకుండా పకడ్బందీగా అమలు చేయాలని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సచివాలయం నుండి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి సన్న బియ్యం పంపిణీ పై అన్ని జిల్లాల కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు భద్రాచలం ఆర్డీవో కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ కాన్ఫరెన్స్ లో మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా ప్రభుత్వం పేద ప్రజల కోసం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రవేశ పెట్టడం జరిగిందని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకాన్ని జిల్లా కలెక్టర్ లు వారి వారి జిల్లాలలోని అన్ని మండలాల్లో వైభవంగా ప్రారంభోత్సవాలు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవానికి స్థానిక ఎమ్మెల్యే, ఎంపీ, మంత్రులు, ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలని సూచించారు. ఇట్టి కార్యక్రమానికి పత్రికలు, ఛానళ్లలో పెద్ద ఎత్తున ప్రచారం కల్పించాలని సూచించారు. సన్న బియ్యం తరలింపు రవాణాలో ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని తెలిపారు. చౌక ధరల దుకాణాల వద్ద మహిళలకు, పురుషులకు ప్రత్యేక క్యూ లైన్లు ఏర్పాటు చేయాలని అన్నారు. మంచి నీటి, నీడ సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ప్రభుత్వం రూ 40 లకు కిలో బియ్యం కొనుగోలు చేసి ఒక్కొక్క వ్యక్తికి 6 కిలోల చొప్పున అందించడం జరుగుతున్నదని, సన్న బియ్యానికి మంచి డిమాండ్ ఉన్నందున బియ్యం పంపిణీలో అవకతవకలు జరగకుండా తగు చర్యలు తీసుకోవాలని, బియ్యం పక్కదారి పట్టకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజాపాలన గ్రామసభలలో నూతన రేషన్ కార్డుల కోసం దరఖాస్తులు చేసుకున్న లబ్ధిదారుల విచారణ ప్రక్రియను వేగవంతం చేసేందుకు ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి త్వరిత గతిన విచారణ ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ వల్ల రేషన్ కార్డులు జారీ చేయాల్సి ఉన్నదని అందువల్ల విచారణ ప్రక్రియను ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా ఎలాంటి ఇబ్బందులు లేకుండా నిర్వహించి అనర్హులను గుర్తించి కార్డులను మంజూరు మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి మాట్లాడుతూ ఇప్పటికే అన్ని జిల్లాలలో కలెక్టర్లు సన్న బియ్యం పథకాన్ని చాలా చక్కగా అమలు చేస్తున్నారని అభినందించారు. ప్రణాళిక బద్ధంగా సన్న బియ్యం పంపిణీ పథకాన్ని క్షేత్ర స్థాయిలో అమలు చేయాలని సూచించారు. ప్రతి మండలంలో చౌక ధరల దుకాణం వద్ద లబ్ధిదారులు బారులు తీరకుండా జాగ్రత్తలు తీసుకోవాలని స్పష్టం చేశారు. బియ్యం రవాణాలో లోపాలు లేకుండా ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం ఏర్పాటు చేయాలని తెలిపారు. సన్న బియ్యం పంపిణీ విషయంలో ఎక్కడైనా లోపాలు తలెత్తితే వెంటనే ప్రభుత్వానికి తెలియచేయాలని తెలిపారు. ప్రభుత్వం చాలా ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమానికి పెద్ద ఎత్తున ప్రచారం కల్పించి ప్రజల్లో అవగాహన తీసుకు రావాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా చౌక ధరల దుకాణాల కు సన్న బియ్యం తరలించామని తెలిపారు. ఇప్పటికే ట్రాన్స్ పోర్ట్ కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించామని ఎక్కడా కూడా అవకతవకలు లేకుండా సక్రమంగా నిర్ణీత సమయంలో రవాణా చేసేలా తగు జాగ్రత్తలు తీసుకున్నామని తెలిపారు. రెవెన్యూ అదనపు కలెక్టర్, పౌరసరఫరాల అధికారులు, చౌక ధరల దుకాణ యజమానులతో ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్నామని తెలిపారు. ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జిల్లాలోని అన్ని మండలాల్లో, మున్సిపాలిటీల్లో నూతన రేషన్ కార్డుల దరఖాస్తులను క్షేత్ర స్థాయిలో విచారిస్తున్నామని తెలిపారు. ఎలాంటి అవకతవకలు జరగకుండా అర్హులైన ప్రతి లబ్ధిదారునికి సన్న బియ్యం పంపిణీ చేస్తామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్, పౌరసరఫరాల శాఖ అధికారి రుక్మిణి, పౌరసరఫరాల శాఖ మేనేజర్ త్రినాద్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# భూములు మావి ఎవరి సొత్తు కాదు.....

**-కేంద్ర ప్రభుత్వం పై ముస్లిం ల నిరసన ర్యాలీ.**

**– సంఘీభావం తెలిపిన కాంగ్రెస్ బిఆర్ ఎస్, సిపిఐ సిపిఎం పార్టీలు.**






**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్**

సత్తుపల్లి పట్టణంలో స్థానిక జామే మసీదు కమిటీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం పార్లమెంటులో ప్రవేశపెట్టిన వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును వ్యతిరేకిస్తూ సత్తుపల్లి మండలంలోని ముస్లిం సోదరులు శుక్రవారం నమాజ్ అనంతరం భారీగా నిరసన ర్యాలీ నిర్వహించారు. వందలాది మంది ముస్లింలు వక్ఫ్ బోర్డు సవరణ బిల్లును ఉపసంహరించుకోవాలని, మోడీ నియంతృత్వ , నిరంకుశ విధానాలు మానుకోవాలని నినాదాలు చేస్తూ నిరసన ర్యాలీ నిర్వహించారు.దేవుడి పేరుతో దానం చేసిన ఆస్తుల కేంద్రంలో ఎన్డీయే ప్రభుత్వం పెత్తనం చెలాయించి కార్పోరేట్ లకు దోచి పెట్టడానికి ఇలాంటి ప్రజావ్యతిరేక విధానాలకు పాల్పడు౦తుందని ర్యాలీ లో పాల్గొన్న నేతలు విమర్శించారు .ర్యాలీ అనంతరం స్థానిక తాహాశీల్దార్ కార్యాలయంలో యం.ఆర్.ఒ కు వినతిపత్రం అందజేశారు.ఈ ర్యాలీకి కాంగ్రెస్, బిఆర్ఎస్, సీపీఎం, సిపిఐ తదితర పార్టీలు మద్దతు ప్రకటి ంచాయి , జామే మజీద్ , మార్కెట్ మజీద్ ఎన్టీఆర్ కాలనీ మజీద్ , ల పరిధిలో ఉన్న మసీదుల నుంచి ముస్లిం సోదరులు పాల్గొన్నారు.

# విశ్వశాంతి విద్యార్థులకు ఉగాది బాల పురస్కారం




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** బాల్యం నుంచే నిరంతర శాస్త్రీయ నృత్య సాధన చేస్తూ ప్రధాన వేదికలపై పలువురి ప్రశంసలు పొందిన విశ్వశాంతి విద్యార్థులకు హైదరాబాద్ త్యాగరాయ గాన సభ ఇటీవల ఉగాది బాల పరిష్కారంతో సత్కరించారు.వారిలో విశ్వశాంతి విద్యాలయానికి అద్వైక( 4వ తరగతి), దర్శిని( 6వ తరగతి) ఉన్నారు.శుక్రవారం విశ్వశాంతి విద్యాలయంలో జరిగిన కార్యక్రమంలో సందర్భంగా ఈ ఇరువురు విద్యార్థినులను ఉపాధ్యాయులు అభినందించారు. ఈ చిన్నారులు హైదరాబాద్ రవీంద్ర భారతి ఆడిటోరియం, కాకినాడ, విజయవాడ, ఏలూరుతదితర కళావేదికలపై కూచిపూడి నృత్య పోటీలలో ప్రతిభ కనపరచారు. వీరి ప్రతిభకు మెచ్చి హైదరాబాద్ మహతి ఆర్ట్స్ థియేటర్స్ వారు ఉగాది సందర్భంగా ఈ అవార్డులు అందజేశారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు ఈ విద్యార్థులతో పాటు వారికి నాట్యాభ్యాసం శిక్షణ ఇచ్చినఅనూష్ బహుదూర్ కు శుక్రవారం అభినందనలు తెలిపారు.

# గురుకులాల ఫలితాలలో బాల తెలుగు విద్యార్థుల ప్రతిభ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండల కేంద్రంలోని బాల వెలుగు పాఠశాలకు చెందిన విద్యార్థులు గురుకులాల 5 వ తరగతి లో ప్రవేశాల ఫలితాలలో ప్రతిభ చూపారు.మొత్తం 16 మంది విద్యార్థులకు గాను,11 మంది వివిధ గురుకుల పాఠశాలలో సీట్లు సాధించారు.శుక్రవారం విడుదల చేసిన గురుకులాల ఫలితాలలో ఉత్తమ ర్యాంకులు సాధించారు. ఈశ్వర్(నాగార్జున్సాగర్), ప్రవీణ్( మరిపెడ), సంజయ్కుమార్ (మహాబుబాద్), శ్రీనాధ్నయక్ (రఘునాధపాలెం), వికాస్ (రఘునాధపాలెం), యువరాజ్ (సింగారెణి), చరణ్కుమార్ (నేరేడుచర్ల), బీ.కుమారి (వైరా),బిందు (వైరా),సిందూ (భద్రాచలం), ఇస్లావత్ దీక్షత్(లంకపల్లి) గురుకుల పాఠశాలలో సీట్లు సాధించినట్లు బాలవెలుగు పాఠశాల ప్రధానోపాధ్యాయుడు పెడవల్లి శ్రీనివాసరావు తెలిపారు.ఈ సందర్భంగా విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు ప్రతిభ సాధించేందుకు అవసరమైన శిక్షణ ఇచ్చిన ఉపాధ్యాయులను అభినందించారు.

# నియోజకవర్గ సమస్యలను పరిష్కరించండి

**– కలెక్టర్ ను కలిసిన ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్, డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** ఖమ్మం కలెక్టర్ కార్యాలయం లో శుక్రవారం ఖమ్మం జిల్లా కలెక్టర్ ముజబుల్ ఖాన్ ని సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ కలుసుకొని ఎండాకాలం దృష్ట్యా సత్తుపల్లి నియోజకవర్గం లో నీటి సమస్య వున్న ప్రాంతాలను గుర్తించి ప్రజలు ఇబ్బందులు పడకుండా నూతన బోర్లు, రిపేర్ లు వున్న మోటర్లు గుర్తించి నీటి సమస్యలు వెంటనే పరిష్కరించాలి అని మరియు సత్తుపల్లి నియోజకవర్గం లో సత్తుపల్లి, కల్లూరు లో షాదీఖానా నిర్మాణ పనులు, ఖబరిస్తాన్ చుట్టూ గోడ నిర్మాణాలు, పలు మసీద్ లో సమస్యలు గురించి , సత్తుపల్లి నియోజకవర్గం లో పలు అభివృద్ధి, సమస్యలు గురించి ఖమ్మం కలెక్టర్ తో చర్చించినారు.

# సుప్రీంకోర్టు స్టే హర్షణీయం: బంధం



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం వేలం వేసి కార్పొరేట్ సంస్థలు కట్టబెట్టాలని ప్రయత్నాన్ని సుప్రీంకోర్టు స్టే విధించడం హర్షణియమని బిఆర్ఎస్ మండల కార్మిక సంఘం నాయకులు బంధం నాగేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో పేర్కొ న్నారు. ప్రభుత్వం భూములు వేలం వేసే ప్రక్రియను ఉపసంహ రించుకోవాలని, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఇలాంటి చర్యలకు పూనుకుంటే భవిష్య త్తులో రాష్ట్ర ప్రభుత్వంపై విద్యార్థులు, మేధావులు ప్రజాసంఘాలు తీవ్రమైన ఆగ్రహం వ్యక్తం చేస్తారని ఆయన హెచ్చరించారు.

# శానిటరీ ఇన్స్పెక్టర్‌కి షో కజ్ నోటీసు

**సూర్య ప్రతినిధి ఖమ్మం**

ఖమ్మం నగర పాలక సంస్థలో పనిచేస్తున్నటువంటి శానిటరీ ఇన్స్పెక్టర్ శంకర్ పై అధికారులు చెప్పినటువంటి పనిలో నిర్లక్ష్యం వహించినందుకు గాను శుక్రవారం షోఖాస్ నోటీసు మున్సిపల్ కమిషనర్ ఇచ్చారు ఈ నోటీస్కి మూడు రోజుల్లో సమాధానం ఇవ్వాలని శంకర్ ని ఆదేశించడం జరిగినది.

# నూతన ఆహార భద్రత కార్డు దరఖాస్తుల పరిశీలన



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** నూతన ఆహార భద్రత కార్డుల జారీ ప్రక్రియకు ప్రభుత్వం సమాయత్వం అవుతున్న నేపథ్యంలో ఇటీవల ప్రజా ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజాపాలన కార్యక్రమంలో ఆహార భద్రత కార్డుల కొరకు మండల వ్యాప్తంగా 2988 మంది దరఖాస్తు చేసుకున్నారని తహసీల్దార్ అనిశెట్టి పున్నం చందర్ తెలిపారు. శుక్రవారం మండల పరిధిలోని ముష్టికుంట గ్రామంలో నూతన ఆహార భద్రత కార్డు దరఖాస్తులను ఆయన పరిశీ లించారు. గిర్ధవర్ మఠం నవీన్ కుమార్ దరఖాస్తులను విచారించి అర్హులైన వారి వివరాలను మొబైల్ యాప్ లో నమోదు చేశారు. మండలంలోని 22 గ్రామాల్లో కొత్త ఆహార భద్రత కార్డు కొరకు దరఖాస్తు చేసుకున్న ప్రతి లబ్ధిదారుడి ఇంటింటికి వెళ్లి రెవెన్యూ సిబ్బంది విచారణ చేపట్టనున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గిర్ధావర్ 1 మఠం నవీన్ కుమార్, జూనియర్ అసిస్టెంట్ నాగార్జున రెడ్డి, రెవెన్యూ, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# టోల్గేట్ వద్ద రెండు బైక్లు డీ... వ్యక్తికి తీవ్ర గాయాలు



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

మండలం లోని రెండు బైక్లు డీకొని ఓ వ్యక్తి కి తీవ్ర గాయాలైయ్యాయి. స్థానికుల కధనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. నేలకొండపల్లి మండలం లోని పైనంపల్లి గ్రామం వద్ద ఉనన టోల్ గేట్ వద్ద శుక్రవారం రెండు బైక్లు డీకొన్నాయి.ఈ ప్రమాదంలో ఖమ్మం కు చెందిన బ్యాంక్ ఉద్యోగి పాపాచారీ కి తీవ్ర గాయాలైయ్యాయి. టోల్ గేట్ సిబ్బంది 108 ద్వారా నేలకొండపల్లి ప్రభుత్వ హాస్పిటల్ లో ప్రధమ చికిత్స చేయించారు. మెరుగైన వైద్యం కోసం ఖమ్మం తరలించారు.మరో ఇద్దరు కు స్వల్పగాయాలైయ్యాయి.

# ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలి

**-నాచేపల్లి పిఎసిఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ**



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ తన్నీరు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని నాచేపల్లి గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు.కొనుగోలు కేంద్రంలో సన్న రకం ఏ గ్రేడు ధాన్యానికి క్వింటాకి 2320 రూపాయలు,బి గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల రవి,సంఘం సభ్యులు నల్లాని మల్లికార్జున్, మందడి భుజంగరావు, మందడి వెంకట రామారావు,పొన్నం శివరాజు,సిరికొండ బ్రహ్మయ్య,గంట జగన్నాథం,ఇన్చార్జి సీఈవో సిహెచ్ వీరబాబు, సంఘ సిబ్బంది బి అశోక్, ఏఈఓ శశిరేఖ,గ్రామ పెద్దలు,రైతులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో ప్రధాని ఫోటో పెట్టాలి – బిజెపి



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...** భారతీయ జనతా పార్టీ పెనుబల్లి మండల శాఖ. మండల అధ్యక్షులు బొర్రా నరసింహారావు అధ్యర్యంలో పెనుబల్లి తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ కి బిజెపి పార్టీ నాయకులు వినతి పత్రం అందించారు. మండలంలో ప్రతీ రేషన్ షాపుల్లో ప్రతీ పౌరుడికి ఉచితంగా ఇచ్చే రేషన్ బియ్యం గరీబ్ కళ్యాణ్ యోజన పథకం ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తుందని పెనుబల్లి మండలంలోని ప్రతి రేషన్ షాపులో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోను పెట్టాలని కోరారు. ప్రతి నెల ఉచితంగా ఇచ్చే రేషన్ బియ్యం వివరాలను బిల్లుల ద్వారా ప్రతి లబ్యదారునికి తెలియజేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికారి ప్రతినిధి పడిగల మధుసూదన్, ఎస్సీ మోర్చా మండల అధ్యక్షులు పేర్ల మహేష్, కోటా సుధాకర్, నాగ ముత్యం తదితరులు పాల్గొన్నారు.

## సూరయ్య బంజర తండాలో సన్న బియ్యం పంపిణీ



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....** పెనుబల్లి మండలం సూరయ్య బంజర తండా గ్రామంలో స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద్ ఆదేశాలతో శుక్రవారం రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ చేశారు. ప్రతి పేదవాడి ఆకలి తీర్చే విధంగా సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం చౌక ధరల దుకాణాల్లో సన్న బియ్యం సరఫరా చేయడం పట్ల సూర్య బంజర తండా గ్రామస్తులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు చౌక ధరల దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రతి ఒక్క లబ్ధిదారులు సన్న బియ్యాన్ని వినియోగించుకోవాలని అక్రమాలకు పాల్పపడితే అధికారులు కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ వైస్ చైర్మన్ రాజబోయిన కోటేశ్వంరావు, గుగులోతు రాంసింగ్, కొల్లి రాజబాబు, కీలోతు సురేష్ నాయక్, కొల్లి ప్రసాద్, శేషయ్య, వాంకుడోత్ కమల, వాంకుడోత్ సూర్యా, డీలర్ పిచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రులు నచ్చేలా ...సమాజం మెచ్చేలా ఉండాలి

**– విశ్వశాంతిలో పదో తరగతి విద్యార్థులకు వీడ్కోలు.**




**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:** ఈ విద్యా సంవత్సరం విశ్వశాంతి లో పదవ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు శుక్రవారం వీడ్కోలు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ ఇక్కడ విద్యనభ్యసించిన గత పదేళ్ల కాలంలో తమ అనుభవాలను పంచుకున్నారు. తమకు సహకరించిన యాజమాన్యానికి, ఉపాధ్యాయులకు కృతజ్ఞతలు తెలిపారు. విశ్వశాంతి ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరావు మాట్లాడుతూ తల్లిదండ్రులు నచ్చేలా, సమాజం మెచ్చేల జీవించాలని విద్యార్థులకు సూచించారు. చదువుతోపాటు మంచి సంస్కృతి , సాంప్రదాయం అలవర్చుకోవాలని అన్నారు. పాఠశాలకు చెందిన గణిత ఉపాధ్యాయుడు అనిల్ పదివేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని హర్షియా అనే విద్యార్థినికి అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల యాజమాన్యం నరుకుల్ల సత్యనారాయణ , ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు జరిగాయి.

## రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలి....

**–రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**–శ్రీ రామనవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్లు మంజూరు,–రాబోయే 7 రోజుల్లో పేదలకు రేషన్ కార్డులు మంజూరు**

**–పాలేరు నియోజకవర్గం పరిధిలో 950 కోట్లతో రోడ్డు అభివృద్ధి పనులు**

**–నేలకొండపల్లి మండలం కట్టుకాచారంలో రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**









**ఖమ్మం (సూర్య బ్యూరో):** ప్రభుత్వం మంజూరు చేసిన వివిధ రోడ్డు నిర్మాణ పనులను 10 రోజులలో ప్రారంభించి యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం కట్టుకాచారంలో పర్యటించి ప్లాన్ నిధులు 3 కోట్లతో చేపట్టిన రాయగూడెం – తక్కెళ్లపాడు వయా కట్టుకాచారం రహదారి వరకు చేపట్టిన రోడ్డు అభివృద్ధి, పటిష్ట పరచు పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గత సెప్టెంబర్ నెలలో రికార్డు స్థాయిలో కురిసిన వర్షాల కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోయారని, రోడ్లు దెబ్బతిన్నాయని, తాత్కాలిక రోడ్ల మరమ్మత్తు, విద్యుత్ లైన్ లు పునరుద్ధరణ, ఇండ్లలోకి నీరు వచ్చిన కుటుంబాలకు పరిహారం, ఇసుక మేటలు వచ్చిన పొలాలకు సైతం నష్ట పరిహారం అందించామని అన్నారు. పాలేరు నియోజకవర్గం పరిధిలో 950 కోట్ల పైగా రోడ్డు పనులు మంజూరు చేశామని అన్నారు. జంక్షన్ నుంచి కట్టుకాచారం వరకు 3 కోట్లతో చేపట్టిన రోడ్డు పనులకు టెండర్లు పూర్తి చేశామని, రాబోయే 10 రోజుల్లో పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కట్టుకాచారం నుంచి బుట్లగుంట వాగు వరకు 2.5 కోట్లతో రోడ్డు పనులు మంజూరు చేశామని అన్నారు. కట్టుకాచారం నుంచి తక్కెలపాడుకు 2 కోట్లు, గ్రామంలో అంతర్గత సిసి రోడ్లకు 41.5 లక్షలు మంజూరు చేశామని, రోడ్డు నిర్వహణకు కోటి 68 లక్షలు, గ్రామం మొత్తం మీద 6 కోట్ల 61 లక్షల పనులు మంజూరు చేశామని, వీటిని 10 నుంచి 15 రోజుల వ్యవధిలో ప్రారంభిస్తామని అన్నారు. రోడ్డు నిర్మాణం పూర్తి కాగానే బస్సు మంజూరు చేస్తామని అన్నారు. రాబోయే వారం రోజుల్లో రేషన్ కార్డులను మంజూరు చేస్తామని అన్నారు. రేషన్ కార్డుదారులకు ఉచితంగా సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని తెలిపారు. శ్రీరామ నవమి తర్వాత బహు పేదలకు ఇందిరమ్మ ఇళ్లు కట్టుకునేలా చర్యలు తీసుకుంటామని అన్నారు. 25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 671 కోట్ల రూపాయల 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన రైతు బంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని అన్నారు. యాసంగి లో కూడా రైతులు పండించిన ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి ఎస్ఇ యుగంధర్, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, నేలకొండపల్లి మండల తహసీల్దార్ మానిక్ రావు, ఎంపిడివో ఎర్రయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## పొయ్యి మీద సన్న బియ్యం

**– పొయ్యి కింద సబ్సిడీ సిలిండర్**

**– పేదోళ్ల కడుపు నింపే కాంగ్రెస్ పార్టీ సర్కారు**

**– సన్న బియ్యం పంపిణీ చేసిన మాజీ గ్రామ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు**




**కల్లూరు సూర్య రూరల్ న్యూస్ ఏప్రిల్ 4 :** పొయ్యి మీద సన్న బియ్యం పొయ్యి కింద సబ్సిడీ సిలిండర్ పేదల కడుపు నింపే కాంగ్రెస్ పార్టీ సర్కారు చల్లగా ఉండాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు ఉప ముఖ్యమంత్రి భట్టి మంత్రులు తుమ్మల పొంగులేటి సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ల కోరిక మేరకు మండల పరిధి తాళ్లూరు వెంకటాపురం గ్రామం లో గ్రామ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ గ్రామ సర్పంచ్ తోటకూర శేషగిరిరావు శుక్రవారం బియ్యం చౌక దుకాణంలో సన్నబియ్యాన్ని లబ్ధిదారుల కు పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత తెలంగాణ ప్రభుత్వంలో ప్రజలకు ఎన్నడూ ఇటువంటి మంచి మంచి పథకాలను అందించలేదని , ఆ ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ కి మాత్రమే ఆ ఘనత దక్కుతుందని ఆయన హర్ష వ్యక్తం చేశారు అందులో భాగంగా ఎన్నికల సమయంలో రేవంత్ రెడ్డి ఏమైతే వాగ్దానాలు చేశారో అవి ఒకదాని వెంట మరొకటి అర్థవంతంగా అమలు చేసి ప్రజలకు అందేలా కృషి చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి , మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సత్తుపల్లి మహిళా శాసన సభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ లకు తోటకూర ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు ఈవేళ పేదోడు ప్రతి ఒక్కరూ సన్నబియ్యంతో భోజనం చేస్తున్నారంటే ఆ ఘనత ఆ అదృష్టం కేవలం కాంగ్రెస్ పార్టీ కి మాత్రమే దక్కుతుందని తోటకూర అన్నారు. రేవంత్ రెడ్డి ఎన్నికల్లో చేసిన హామీలను ఇప్పటికీ చాలా వరకు పూర్తి ప్రజలకు బహుమతులు అందజేయడం జరిగిందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు తోటకూర శేషగిరిరావు సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు నాయుడు చందర్రావు జొన్నలగడ్డ ప్రసాదు రామిశెట్టి నాగేశ్వరావు జొన్నలగడ్డ బాలరాజు రాజులపాటి రామకృష్ణ రాజులపాటి లాలయ్య పామర్తి అయ్యప్ప ఇటుకల నాగ నాయుడు శ్రీను మర్సకట్ల దావీదు రాజులపాటి చిన్న లాలయ్య మోదుగు బాబు మోదుగు మంగయ్య అరిగెల బాబు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి భద్రత ఎక్స్‌గ్రేషియా చెక్కు అందజేసిన పోలీస్ కమిషనర్



**ఖమ్మం (సూర్య బ్యూరో):** ఖమ్మం టూ టౌన్ పోలీస్ స్టేషన్ లో భాధ్యతలు నిర్వహిస్తూ ఇటీవల మరణించిన హెడ్ కానిస్టేబుల్ బి. పాపా కుటుంబ సభ్యులకు రూ. 8,00,000/- భద్రత ఎక్స్గ్రేసియా చెక్కు ను శుక్రవారం పోలీస్ కమిషనర్ సునీల్ దత్ చేతులమీదుగా అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ ...శాఖపరంగా ఎటువంటి సహాయ సహకారాలు అందించేందుకైన పోలీస్ అధికారులు అందుబాటులో వుంటారని అన్నారు. పోలీసు కుటుంబాలకు అన్ని విధాల ఆదుకుంటామన్నారు.

## మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం....

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

-కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేసిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం (సూర్య బ్యూరో):** మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి కూసుమంచి లోని తన క్యాంపు కార్యాలయంలో గిరిజన మత్స్యకారులకు వలలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ, మత్స్యకారులకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. భారతీయ వ్యవసాయ పరిశోధనా మండలి, న్యూ ఢిల్లీ ఆర్థిక సహాయంతో, ఖమ్మం జిల్లా మత్స్యకార గిరిజనుల అభివృద్ధి కొరకు పాలేరు మత్స్య పరిశోధన స్థానంలో 3 రోజుల శిక్షణ తో పాటు, వారి ఆర్థిక అభివృద్ధి, చేపల పట్టుబడి కోసం వలలు తదితర సామాగ్రి కలిపి ఒక్కొక్కరికి 8 వేల 500 రూపాయల విలువ చేసే సామాగ్రి చొప్పున 50 మంది గిరిజన మత్స్యకారులకు మంత్రి అందజేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఇందిరమ్మప్రభుత్వం ప్రతి పేద కుటుంబానికి అన్ని రకాలుగా అండదండలుగా ఉంటుందని అన్నారు. దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు అందజేశారు. దివ్యాంగ సోదరులకు గతంలోనే మూడు చక్రాల వాహనాలు పంపిణీ చేశామని, ఇది నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని రాష్ట్రంలోని దివ్యాంగులందరికీ వాహనాలు భవిష్యత్తులో అందిస్తుందని అన్నారు. అనంతరం కూసుమంచిలో 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న విద్యుత్ శాఖ రెవెన్యూ కార్యాలయ భవన నిర్మాణానికి మంత్రి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, జిల్లా మత్స్య శాఖ అధికారి శివప్రసాద్, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## యాసంగి లోను సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తాం....

-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

-4 దశల్లో ఇందిరమ్మ ఇండ్ల సహాయం గ్రీన్ చానల్ ద్వారా విడుదల

-నేలకొండపల్లి మండలం బోదులబండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి





**ఖమ్మం, సూర్యా బ్యూరో ఏప్రిల్ -04 :** యాసంగి పంట కొనుగోళ్ల సమయంలోనూ సన్న వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖా మాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. శుక్రవారం మంత్రి, నేలకొండపల్లి మండలం బోదుల బండ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మహిళలు, యువత, రైతుల దీవెనలతో రాష్ట్రంలో ఇందిరమ్మ ప్రభుత్వం వచ్చిందని అన్నారు. గత పాలకులు రాష్ట్రంపై అప్పుల భారం మోపినప్పటికి ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 25 లక్షల 65 వేల మంది రైతులకు 20 వేల 671 కోట్ల రూపాయలు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని, గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల కోట్ల రైతుబంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి క్వింటాల్ కు 500 రూపాయల చొప్పున బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. ప్రజా ప్రభుత్వంలో రికార్డు స్థాయిలో ధాన్యం పండిస్తున్నారని అన్నారు. యాసంగి లో కూడా రైతుల పండించిన ధాన్యానికి 500 రూపాయల బోనస్ బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. మిల్లర్లు రైతుల నుండి తరుగు పేర అర కిలో తగ్గించిన కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి అన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, ఆర్టిసి బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం, 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్, రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం సరఫరా వంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. శ్రీరామ నవమి నుంచి ఇందిరమ్మ ఇళ్లను రాజకీయాలకతీతంగా అర్హులందరికీ మొదటి దశలో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల కోసం గ్రీన్ చానల్ ద్వారా 4 దశలలో నిధుల విడుదల జరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. ఇం దిరమ్మ ఇండ్ల క్రింద సొంత స్థలం ఉన్నవారికి 5 లక్షల రూపాయల ఆర్థిక సహాయం 4 విడతలలో అందుతుందని, ఫౌండేషన్ వేసిన తర్వాత లక్ష రూపాయలు, కిటికిలు వేసిన తర్వాత లక్ష పాతిక వేలు, స్లాబ్ దశ చేరిన తర్వాత లక్ష 75 వేల రూపాయలు, ఇండ్లు పూర్తి చేసిన తర్వాత మరో లక్ష రూపాయల సహాయం అందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహకార అధికారి గంగాధర్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ శ్రీలత, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, పాలేరు నియోజకవర్గ ప్రత్యేక అధికారి రమేష్, మిషన్ భగీరథ ఇఇ వాణిశ్రీ, నేలకొండపల్లి మండల తహసీల్దార్ మానిక్ రావు, ఎంపిడివో ఎర్రయ్య, ప్రజాప్రతినిధులు, అధికారులు, పాల్గొన్నారు.

## రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలి....

-రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

-13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యం ఉచిత సరఫరా

-నూతన రేషన్ కార్డు దరఖాస్తుల స్రూట్కిని వేగవంతం చేయాలి

-సన్న బియ్యం సరఫరాపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి ఉత్తమ్, సి.ఎస్.










**ఖమ్మం, సూర్య బ్యూరో ఏప్రిల్ -04:** రేషన్ షాపులకు సన్న బియ్యం రవాణా వేగవంతం చేయాలని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సన్న బియ్యం సరఫరాపై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డితో కలిసి కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ 40 రూపాయలు పైగా కిలో బియ్యానికి వెచ్చించి ప్రజలకు ఉచితంగా దొడ్డు బియ్యం సరఫరా చేశామని, చాలా పెద్ద మొత్తంలో నిధులు ఖర్చు చేసి ప్రజలకు బియ్యం సరఫరా చేస్తున్నప్పటికీ 70 నుంచి 80 శాతం వరకు ఆ బియ్యాన్ని ప్రజలు తినేవారు కాదని, రీసైక్లింగ్ ద్వారా కోళ్ల ఫారాలకు, ఇతర అవసరాలకు తరలి వెళ్లేదని తెలిపారు. మన రాష్ట్రంలో అత్యధిక జనాభా దొడ్డు బియ్యం తినడం ఆపేసారని, దీనిని గమనించి రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం ఉచితంగా సరఫరా చేసే కార్యక్రమం చేపట్టామని అన్నారు. సన్న బియ్యం సరఫరా పంపిణీ విజయవంతం అవుతుందని, పేదలు, ప్రజలు సన్న బియ్యం సంతోషంతో స్వీకరిస్తున్నారని అన్నారు. రేషన్ షాపులకు సన్న బియ్యం సరఫరా రవాణా వేగవంతం చేయాలని మంత్రి అధికారులకు సూచించారు. రవాణా కాంట్రాక్టర్లతో సమావేశం నిర్వహించి సన్న బియ్యం రవాణాపై కలెక్టర్ లు ప్రత్యేక శ్రద్ధ వహించాలని అన్నారు. 13 వేల కోట్లు ఖర్చు చేసి 30 లక్షల మెట్రిక్ టన్నుల బియ్యాన్ని రేషన్ కార్డుదారులకు ఉచితంగా పంపిణీ చేస్తున్నామని, ప్రభుత్వానికి మంచి పేరు వచ్చేలా చూడాలని అన్నారు. ఈ సందర్భంగా సీఎస్ శాంతి కుమారి మాట్లాడుతూ, సన్న బియ్యం సరఫరా కార్యక్రమాన్ని రాష్ట్ర వ్యాప్తంగా విజయవంతంగా లాంచ్ చేయడం జరిగిందని, దీనికి కృషి చేసిన అధికారులకు, సిబ్బందికి ప్రత్యేక అభినందనలు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ కారణంగా రేషన్ షాపుల వద్ద ఒకేసారి డిమాండ్ పెరిగి పోతున్నందున బియ్యం రవాణా వేగవంతం చేయాలని, రేషన్ షాపుల వద్ద అవసరమైన మేర బియ్యం అందుబాటులో పెట్టాలని అన్నారు. పేదల ఇంటికి సన్న బియ్యం సరఫరా అతి గొప్ప విజయమని అన్నారు. నూతన రేషన్ కార్డుల దరఖాస్తుల స్రూట్కిని వేగవంతం చేయాలని అన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 14న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతికి 500 మందికి అన్నదానం

## -మాల మహానాడు జిల్లా జనరల్ సెక్రెటరీ అల్లాడి పౌల్ రాజు..

**భద్రాచలం సూర్య(మేజర్ న్యూస్ ) -**
ఈనెల 14వ తేదీన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి నేపథ్యంలో మాల మహానాడు జిల్లా జనరల్ సెక్రెటరీ అల్లాడి పౌలు రాజు ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ సెంటర్ యందు నిరుపేదలకు 500 మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లుఅల్లాడి తెలిపారు.పట్టణ స్థానిక ఏఎంసీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంనిర్వహించారు.. శుక్రవారం నిర్వహించిన మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని ఆయన ప్రసంగించారు. ప్రపంచ మేధావి, నవభారత నిర్మాత , భారతరత్న బిఆర్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి నిమ్న జాతుల ఆరాధ్య దైవం డాక్టర్ అంబేద్కర్ అని కొనియాడారు.. అంబేద్కర్ రాజ్యాంగం రచించి అన్ని వర్గాల జాతులకు హక్కులు కల్పించిన మహానుభావుడని, ఏప్రిల్ 14 జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించడానికి మాల మహానాడు ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అంబేద్కర్



జయంతి కార్యక్రమానికి భద్రాచలంలోని పుర ప్రముఖులు, మేధావులు ,అంబేద్కర్ వాదులు, అంబేద్కర్ అభిమానులు, ఉద్యోగస్తులు, యువక ులు విద్యార్థులు ,మహిళలు, మాల మహానాడు కమిటీ సభ్యులు ప్రతి ఒక్కరు అన్నదాన కార్యక్రమంలో పాల్గొని జయప్రదం చేయాలని అల్లాడి పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మాల మహానాడు నాయకు లు రామకృష్ణ, కుసిని మంజువాణి, సుబ్బలక్ష్మి,సుజాత, జ్యోతి, ఆదిలక్ష్మి, సత్యవతి, సుహాసిని, హంస వేణి, అనిత,నాగమణి, పాల్గొన్నారు..

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కొమరం భీమ్ విగ్రహాలను ఆవిష్కరించిన ఎమ్మెల్యే జారె

**దమ్మపేట, సూర్య(మేజర్ న్యూస్)-**
మండలపరిధిలోని మందలపల్లి సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల, కళాశాలలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్, కొమరం భీమ్ విగ్రహా లను శుక్రవారం ఎమ్మెల్యే జారె ఆది నారాయణ ఆవిష్కరించారు. ఈ సం దర్భ ంగా విద్యార్థులతో ఎమ్మెల్యే మాట్లాడుతూ పరీ క్షలు ముగిసిన తరువాత ఇంటికి వెళ్లి చదు వుపై అలసత్వం వహించకుండా ఇంటివద్ద చదువుతూనే వృత్తి విద్యా కోర్స్ లకు సంబందించిన సమ్మర్ క్యాంపులు వినియోగించు కోవాల న్నారు. అలాగే సరదా కోసం చెరువులు కుంటలవైపు వెళ్లి ఈత రాక ప్రాణాలమీదకు తెచ్చుకోవద్దని సూచించా రు. తల్లిదండ్రులు వేసవి సెలవులలో పిల్లలపై ప్రత్యేక నిఘా ఉంచాల న్నారు. అనంతరం ఇదే పాఠశాలలో గత నెల ఆకస్మిక సందర్శనలో భాగంగా విద్యార్థులకు తాగునీటి సమస్యను తెలుసుకున్న సందర్భంలో వెంటనే బోర్ మోటార్ మంజూరు మంచినీటి సమస్య లేకుండా చేస్తానని చెప్పారు. చెప్పిన





మాటకు కట్టుబడుతూ నూతన మోటార్ ను స్విచ్చాన్ చేసి ప్రారంభిం చారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు మద్దిశెట్టి సత్యప్రసాద్, ప్రిన్సిపాల్ డాక్టర్ కె వెంకటేశ్వర్లు, వైస్ ప్రిన్సిపాల్ పి విశ్వనాధ్ కుమార్, పిఈటీ గోపాల్, ఉషారాణి, శ్రీనివాసరావ, మండల నాయకులు పర్వతనేని ప్రసాద్, చిన్నశెట్టి యుగంధర్, ముళ్ళపూడి వెంకటేశ్వరరావు ,సాయిల నర్సి, పగడాల రాంబాబు , సుఘసాని శ్రీధర్,గ్రామశాఖ అధ్యక్షులు సిర్నెని వెంకయ్య, షాకీర్ పాషా , చీకటి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన అధికారులు

## - కల్లూరులో సన్నబియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించిన తహసిల్దార్, ఏఎంసీ చైర్మన్, యాసా శ్రీ కాంత్

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 4 :**
కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ రాహుల్ గాంధీ ప్రియాంక గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సారాధ్యంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి మంత్రులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి మహిళా శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం శుక్రవారం పట్టణం లో ని దుకాణం నెంబర్ 3 లో స్థానిక ఎమ్మార్వో పులి సాంబశివుడు ఆర్ఐ, సుజాత ఏఎంసీ మహిళ చైర్మన్ "భాగం నీరజ ప్రభాకర్ చౌదరి చేతుల మీదుగా ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగాఏఎంసీ మహిళా చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి మాట్లాడుతూ గత పాలకులు 10 సంవత్సరాలపాటు పాలన చేశారే కానీ ఇటువంటి బౌద్ధమైన పథకాలను అమలు చేయకనే గత పాలకులను తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఇంటికి సగం ఎంపి ఇటువంటి బహుతర అత్యుత్తమ పథకాలను ఎన్నికలలో భాగంగా వాగ్దానాలు చేసిన రేవంత్ రెడ్డి అతి తక్కువ సమయంలోనే ఒకదాని వెంట మరొక బహుత్రమైన ఇటువంటి పథకాలను అందజేసిన ఘనత కేవలం కాంగ్రెస్ పార్టీకి దక్కుతుందని ఆమె తన ఆశ భావాన్ని వ్యక్తం





చేశారు అందులో భాగంగా భారత దేశంలోనే మొట్ట మొదటి సారిగా పేదలకు సన్న బియ్యం పంపిణీ చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఈ అవకాశాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆమె వారిని కోరారు అనంతరం తెలం గాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్ర మాన్ని గత ప్రభుత్వాలలో మాదిరిగా కాకుండా రేషన్ డీలర్లు అందరూ సక్ర మంగా ఈ పథకాన్ని పేదలకు అందేలా చూడాలని అదేవిధంగా మండలంలో, గ్రామాల్లో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అందరూ కలసి సమిష్టిగా లికాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్నటువంటి సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరిస్తూ ఆ పథకాలను అర్హులైన ప్రతి ఒక్క లబ్ధి ధారునికి అందేలా చూడాలని ఆమె కోరారు ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ ఎంపీటీసీ సభ్యులు దామల రాజు, యాసా శ్రీకాంత్, ఏసుబాబు, బొల్లం ఉపేందర్ గౌడ్, గుమ్మడిదల ప్రవీణ్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అధిక సంఖ్యలోపాల్గొన్నారు.

# మండల వ్యాప్తంగా భారీ వర్షం

## - లోతట్టు ప్రాంతాలు జలమయం తడిసిన మిర్చి
## - ఎండ వేడి నుంచి ఉపశమనం పొందిన మండల ప్రజలు

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-**
చంద్రుగొండ మండల వ్యాప్తంగా గురువారం రాత్రి భారీ వర్షం కురి సింది. దీంతో లోతట్టు ప్రాంతాలు నీట మునిగాయి. ఒక్కసారిగా భారీ వర్షం పడటంతో మిర్చి కళ్ళాల్లో ఆరబోసిన మిర్చి పూర్తిగా తడిసి పోగా, కోతకు కొచ్చిన వరి పొలాలు కింద పడిపోయాయి. భారీ వర్షంతో మామిడి రైతులు హర్షం వ్యక్తం చేశారు. మామిడి కూతకొస్తున్న సమయంలో వర్షం పడటంతో చెట్లకు ఊపిరి పోసినట్లు అయిందని మామిడి రైతులు తెలిపారు. ఏది ఏమైనా నెల రోజుల నుంచి ఎండ తీవ్రతకు, ఈక్కపోతను అనుభవిస్తున్న మండల ప్రజలు ఒక్కసారిగా భారీ వర్షం పడి వాతావరణం చల్లబడటంతో వెదర్ కూల్ ను ఆస్వాదించారు. సుమారు ఐదు నెలలుగా వర్షాలు లేకపోవడంతో మూగజీవాలు, గోవులు, సైతం సరైన మేత, నీరు, దొరకక అల్లాడుతున్నాయి. ఈ వర్షంతో గడ్డి పెరగడంతో పాటు చెరువుల్లో నీరు చేరడంతో వాటి ఆకలి, నీటి, బాధ తీరినట్లు అయింది.





# జిల్లా సభ్యురాలు ఏసు మణిని పరామర్శించిన మండల మహిళా సభ్యులు..

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) -**
ఇటీవల సయాటికా తొంటి నొప్పితో బాధపడుతూ చికిత్స పొంది ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్న జిల్లా దిశా కమిటీ సభ్యురాలు, మండల మహిళా నాయకురాలు సొంగా యేసు మణిని శుక్రవారం మండల మహిళా సభ్యులు పరామర్శించారు. ఈ సందర్భంగా పూర్తిగా కోలుకునే వరకు ఇంటి వద్ద ఉండి విశ్రాంతి తీసుకోవాలని సభ్యులు సూచించారు. ఇటీవల జిల్లా మహిళా మండలి నుంచి యేసు మణి కి జరిగిన సందర్భాన్ని దృష్టిలో ఉంచుకోకుండా ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని న్యాయం జరిగే వరకూ మండల మహిళా సంఘాలు అండగా ఉంటాయని భరోసా కలిగించారు. పరామర్శించిన వారిలో భారతి, నిర్మల, రాధా,నాగమణి, రమణ, దీపిక, ఉన్నారు.



# తీర్థాల,మారెమ్మ తల్లి ఆలయాలకు నూతన కమిటీలు

## -ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఉత్తర్వులు

**ఖమ్మం రూరల్ సూర్య మెజర్ న్యూస్:**
నియోజకవర్గంలోని ఖమ్మం రూరల్ మండలం తీర్థాల సంగమేశ్వర స్వామి ఆలయం, ఏదులా పురం మున్సిపాలిటీ రెడ్డిప ల్లిలోని మారెమ్మ తల్లి ఆలయానికి నూతన కమిటీలను నియమిస్తూ తెలంగాణ ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఉత్తర్వులు జారీచేశారు. మంత్రి పొంగులేటి సూచన మేరకు ఈ కమిటీ ఎంపిక ప్రక్రియ జరిగింది. సంగమేశ్వర స్వామి ఆలయ చైర్మన్ గా భూక్యా రావోజీ, సభ్యులుగా బోజెడ్ల లలితమ్మ, బండారు నాగేశ్వరరావు, మాలోతు వెంకటేశ్వర్లు, సింగిరెడ్డి బాస్ రెడ్డి, మద్దెల ఉప్పలయ్య, భూక్యా సేవియాను నియమించారు. మారెమ్మ తల్లి ఆలయ చైర్మన్ తిప్పిరెడ్డి వీరారెడ్డి, సభ్యులుగా కుసుమ రాజారాములు, నాగండ్ల ఉపేందర్, భట్టు చలమయ్య, చీకటి శ్రీనివాస రావు, వీర్ల వెంకటేష్, అజ్మీర వెంకన్న, కందుల అబ్బిరెడ్డి, బాణోతు భాస్కర్, బి. కమలమ్మ, కీర్తి లక్ష్మీనారాయణ, దండి రామారావును ఎంపిక చేశారు. ఏడాది పాటు వీరు పదవిలో కొనసాగుతారు. తమ పై నమ్మకంతో ఆలయ కమిటీలో చోటు కల్పించిన మంత్రి పొంగులేటికి కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



## ఏప్రిల్ 25,26,27 తేదీలలో ఖమ్మం నగరంలో

# ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర 5వ మహాసభల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**

భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్.ఎఫ్. ఐ) తెలంగాణ రాష్ట్ర 5 వ మహాసభలను 2025 ఏప్రిల్ 25,26,27 తేదీలలో ఖమ్మం నగరంలో నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్, ప్రవీణ్ లు తెలిపారు. ఈ సందర్భంగా సుందరయ్య భవనంలో ఆహ్వాన సంఘం చైర్మన్ ముల్లా శ్రీనివాసరావు గౌరవాధ్యక్షులు రవి మారుతి వైస్ చైర్మన్ వీరారెడ్డి ఎస్ఎఫ్ఐ మాజీ జిల్లా కార్యదర్శి నర్రా రమేష్, మాజీ జిల్లా కార్యదర్శి కళ్యాణం వెంకటేశ్వరరావు మాజీ జిల్లా అధ్యక్షులు బొంతు రాంబాబు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుధాకర్ ప్రవీణ్ ఎస్ఎఫ్ఐ మాజీ నాయకులతో కలిసి వాల్ పోస్టర్ ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా ఆహ్వాన సంఘం చైర్మన్ ముల్లా శ్రీనివాసరావు గౌరవాధ్యక్షులు రవి మారుతి వైస్ చైర్మన్ వీరారెడ్డి ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 10 లక్షల సభ్యత్వంతో అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్.ఎఫ్. ఐ ఉందని, రాష్ట్రంలో నిత్యం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని తెలంగాణలో పోరాడుతుంది. విద్యారంగంలో కార్పొరేటీకరణ, కేంద్రీకరణ, వ్యాపారీకరణకు వ్యతిరేకంగా అనేక మిలిటెంట్ పోరాటాలను రాష్ట్ర వ్యాప్తంగా నడిపిస్తుందని నూతన విద్యాసంస్కరణలు పేరుతో విద్యారంగంలో తీసుకు వస్తున్న విద్యా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ, విద్యార్థులందరిని ఐక్యం చేసి దేశవ్యాప్తంగా అనేక పోరాటాలు నడుపుతుందని అన్నారు. ప్రస్తుతం దేశాన్ని పాలిస్తున్న పాలకులు విద్యను అంగడి సరుకుగా మార్చి అణగారిన, పేద వర్గాల విద్యార్థులకు విద్యను దూరం చేసేందుకు ఆధునాతన విద్యావిధానం పేరుతో విద్యలో సమూల మార్పులు అంటూ నూతన విద్యా విధానం- 2020 తీసుకువస్తున్నారు. విదేశీ యూనివర్సిటీలను దేశ విద్యారంగంలోకి అనుమతిస్తూ కార్పొరేట్, ప్రైవేట్ సంస్థలను విద్యారంగంలోకి ఆహ్వానిస్తున్నారు. నూతనంగా అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం విద్యారంగాన్ని మరింత సంక్షోభంలోకి నెట్టే విధానాలు అమలు చేస్తుందని రాష్ట్రంలో పెండిరగ్ స్కాలర్షిప్స్ ఫీజురీయంబర్స్ విడుదల చేయాలని, సంక్షేమ, గురుకుల వసతిగృహాలకు మెస్, కాస్మోటిక్ ఛార్జీలు పెంచాలని, స్వంత భవనాలు నిర్మించాలని పాఠశాలలకు మౌలిక సదుపాయాలు కల్పించి సమస్యలు



పరిష్కారం చేయాలని నిరంతరం పోరాడుతుందన్నారు. కేవలం పోరాటాలు కాకుండా సేవా కార్యక్రమాలు కూడా నిర్వహిస్తుందని ఖమ్మంలో వరదలు వచ్చిన సందర్భంలో వాలంటీర్లుగా సేవలు అందించింది. కరోనా సందర్భంలో రెడ్ వాలంటీర్ల పేరుతో ఐసోలేషన్ కేంద్రాలలో సేవలు అందించింది. కరోనా బాధితులకు భోజనాలు అందించి సేవ కార్యక్రమాలు నిర్వహించింది. విద్యార్థులలో సృజనాత్మకతను పెంచేందుకు, అనేక అంశాలపై అవగాహన సదస్సులు, మహిళల రక్షణకై సదస్సులు, టాలెంట్ టెస్టులు, రక్తదాన శిబిరాలు, శ్రమదానాలను నిర్వహిస్తుంది. విద్యార్థులలో దేశభక్తి భావాలు పెంపు కోసం జాతీయోద్యమ వీరుల జయంతులు, వర్ధంతుల సందర్భంగా సెమినార్లు, బహుముఖ కార్యక్రమాలు నిర్వహిస్తుంది.

శ్రమ సంస్కృతి లో భాగంగా కార్మికులు, వ్యవసాయ కార్మిక, రైతాంగ పోరాటాలలోనూ పాల్గొంటూ వారికి మద్దతుగా నిలుస్తుంది. సమాజ అభివృద్ధికి ఆటంకంగా ఉన్న కులం పోవాలని, కులనిర్మూలన, కులవివక్షతకు వ్యతిరేకంగా పోరాడుతుంది. మతసామరస్యం, ప్రజాస్వామ్యం లాంటి రాజ్యాంగ విలువలకు ప్రాధాన్యత ఇస్తూ, వాటి పరిరక్షణకై పాటుపడుతుందన్నారు. భవిష్యత్తు తెలంగాణ రాష్ట్ర విద్యారంగ పరిరక్షణకు, విద్యార్థి పోరాటాలకు దిక్సూచి కానున్న ఎస్ఎఫ్ఐ 5వ తెలంగాణ రాష్ట్ర మహాసభలను విద్యార్థులు, మేధావులు, సామాజిక వేత్తలు అందరూ కలిసి జయప్రదం చేయాలనీ అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ మాజీ నాయకులు మాదినేని రమేష్, మాజీ జిల్లా అధ్యక్షులు కేవీ నవీన్, మాజీ నాయకులు బోడపట్ల రవీందర్, వాసిరెడ్డి వరప్రసాద్ జిల్లా ఉపాధ్యక్షులు రాజు, నాయకులు వినోద్, లోకేష్, వరుణ్, రమణ తదితరులు పాల్గొన్నారు.

## గుర్తు తెలియని అనాథ శవాలకు అంత్యక్రియలు

## నిర్వహించిన అన్నం సేవా ఫౌండేషన్

**ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):**



ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో రెండు అనాథ శవాలకు అన్నం ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. ఖమ్మం రైల్వే పోలీస్ పరిధిలోని బోనకల్ రైల్వే స్టేషన్ దగ్గర గుర్తుతెలియని 40 సంవత్సరాల మగ వ్యక్తి రైలు ఢీకొని మృతిచెందగా అతని వద్ద ఎలాంటి ఆధారాలు లభ్యం కాలేదు అట్టి మృతదేహాన్ని రైల్వే పోలీస్ వారి సమక్షంలో ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురికి తరలించి భద్రపరచడం జరిగింది. మరొక ఘటనలో ముదిగొండ పోలీస్ పరిధిలోని మున్నేరులో గుర్తుతెలియని యువకుడి మృతదేహం పూర్తిగా కుళ్ళిపోయిన దశలో ముదిగొండ పోలీస్ లు గుర్తించి మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాల మార్చురీలో భద్రపరిచారు. ఇప్పటివరకు ఈ రెండు మృతదేహాల కొరకు ఎవరూ రానందున గుర్తుతెలియని అనాథ శవాలుగా భావించిన రైల్వే పోలీస్ వారు ముదిగొండ పోలీస్ వారు శవ పరీక్షల అనంతరం ఈ కుళ్ళిపోయిన మృతదేహాలను దహన సంస్కారం చేయుట కొరకు రైల్వే పోలీస్ వారు ముదిగొండ పోలీస్ వారి సమాచారం మేరకు ఖమ్మం నగరానికి చెందిన అన్నం ఫౌండేషన్ మార్చురీ వద్దకు చేరుకొని శవ పరీక్ష అనంతరం పోలీస్ వారు వైద్యశాల సిబ్బంది సమక్షంలో మార్చురీ నుండి ఈ రెండు అనాథ మృతదేహాలను స్వాధీనం చేసుకున్న అన్నం ఫౌండేషన్ ఈ కుళ్ళిపోయిన మృతదేహాలకు తెల్ల వస్త్రంతో చుట్టి పూలు తల్లి పూలదండలతో గౌరవించి బల్లెపల్లి వైకుంఠ ధామానికి తరలించి దహన సంస్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అన్నం ఫౌండేషన్ చైర్మన్ అన్నం శ్రీనివాసరావు తో పాటు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# అరకేజీ ధాన్యం తరుగు తీసినా జైలుకు పంపిస్తాం

### -శ్రీరామనవమి తరువాత ఇందిరమ్మ ఇళ్ల ప్రారంభం

### -రాబోయే వారం రోజులలో పేదలకు రేషన్ కార్డులు మంజూరు

### -రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

రాష్ట్రంలో మిల్లర్లు రైతుల వద్ద ధాన్యం కటింగ్ పెడితే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారుల ను ఆదేశించారు. మండలంలోని కట్టుకాచారం లో బీటీ రోడ్డు కు శంఖుస్థాపన చేశారు. బోదులబండ లో ధాన్యం కొనుగోలు కేంద్రంను,అనంతనగర్ లో నూతన విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా జరిగిన సభలలో ఆయన మాట్లాడుతూ...రాష్ట్ర వ్యాప్తంగా రైతుల విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని సూచించారు. మిల్లర్లు రైతుల వద్ద అరకేజీ ధాన్యం తరుగు తీసినా జైలుకు పంపిస్తామని హెచ్చరించారు. పేదల సమస్యలు పరిష్కారం కోసం ఇందిరమ్మ ప్రభుత్వం ను తెచ్చుకున్నామని అన్నారు. ఆనాటి ప్రభుత్వం పెద్ద మనిషి 7.19 కోట్ల అప్పులు చేశారని అన్నారు. రైతులు రాజులు చేయాలని ఉద్దేశంతో ప్రభుత్వం రైతుల కోసం అనేక పథకాలు ప్రవేశపెట్టిందని అన్నారు. 20 వేల 600 కోట్లు లను 25.65 లక్షల మంది రైతులకు రుణమాఫీ ప్రభుత్వం చేసిందని అన్నారు. ఎన్నికల ముందు గత ప్రభుత్వం రైతుబంధు పదివేలు ఇస్తామని ఇవ్వలేకపోయారని అన్నారు. ప్రభుత్వం వచ్చిన తర్వాత 12 వేల రైతు భరోసా ఇస్తున్నామని అన్నారు. వరి వేస్తే ఉరే అని రైతులను గత ప్రభుత్వాలు పెద్దమనిషి అన్నారు. ఇందిరమ్మ ప్రభుత్వం రైతులు పండించిన ధాన్యంపు మద్దతు ధరకు 500 బోనస్ ఇస్తుందని అన్నారు. ప్రభుత్వం ఆర్థికంగా ఇబ్బందుల్లో ఉన్నప్పటికీ శ్రీరామనవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్లను పార్టీలకతీతంగా



కట్టించి తీరుతామని అన్నారు. రాబోయే వారం రోజుల్లో పేదలకు రేషన్ కార్డులు మంజూరు చేస్తామని పేర్కొన్నారు. పాలేరులో 950 కోట్లతో రోడ్లు అభివృద్ధి పనులు చేస్తున్నట్లు తెలిపారు. నిరంతరం విద్యుత్ ను సరఫరా చేసేందుకు నూతన విద్యుత్ సబ్స్టేషన్ నిర్మిస్తున్నట్లు తెలిపారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు వడ్డీలు కట్టుకుంటూ మరొక పక్క అభివృద్ధి,సంక్షేమం వెనక పడకుండా చూస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ సంస్థ చైర్మన్ బొర్రా రాజశేఖర్,విద్యుత్తు సి ఈ.రాజుచౌహాన్,ఎస్.ఈ. శ్రీనివాస చారి,జె డి ఏ పుల్లయ్య,డీఎస్ఓ శ్రీలత, మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నపూసల సీతారాములు, నాయకులు వజ్జా రమ్య,నెల్లూరి భద్రయ్య,కోడాలి గోవిందరావు,బచ్చలకూరి నాగరాజు,రాయపూడి నవీన్,బొడ్డు బొందయ్య, జెర్రిపోతుల సత్యనారాయణ,గుండా బ్రహ్మం,కడియాల నరేష్,బోయిన.వేణు,వివిధ సొసైటీ చైర్మన్ లు,వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మా రామయ్యకు సాయం అందించారు.......

- దళితవాడలోని రామయ్య దాతల కోసం ఎదురుచూపు..
- ఎవరికైనా కష్టం వస్తే రామచంద్ర ప్రభు అంటారు.. కానీ ఇక్కడ హరిజనవాడలో రామయ్య కైంకర్యాలకు కష్టంగా ఉంది అని ఓ రామదాసు అంటున్నాడు..



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

నిత్య కళ్యాణం పచ్చ తోరణంల వెలిసిల్లుతున్న భద్రగిరి శ్రీరామచంద్రమూర్తి ఇక్కడ దళిత వాడలో మాత్రం దీప ధూప నైవేద్యాల కై ఎదురు చూస్తున్నారు.. ఇక్కడ దళితవాడలోని ప్రజలు తమ ఉడత భక్తి తో దాతల సహకారంతో స్వామివారిని అయితే ప్రతిష్టించి ఆలయ నిర్మాణం చేశారు. కానీ ఆయన కైంకర్యాల కై దాతలు సహకారం కోసం ఎదురుచూస్తున్నారు. వివరాల్లోకి వెళితే ఖమ్మం జిల్లా సత్తుపల్లి మండలం గంగారం గ్రామంలోని పాత హరిజనవాడ లో ఇక్కడి ప్రజలందరికీ శ్రీరాముని గుడి నిర్మించాలని ఇక్కడి రామదాసు అలియాస్ తుకారాం 2012 నుంచి ఎంతో శ్రమించి పోరాడి ఇక్కడి ప్రజలు దాతల సహకారంతో 2020 లో శ్రీరాముని గుడి నిర్మించారు. కానీ ఇప్పుడు ఆ జగదభిరామునికి నిత్య పూజల కై దాతల సాయం కోసం ఎదురుచూస్తున్నారు. రెక్క ఆడితే కానీ డొక్కాడని ఇక్కడి దళితవాడ ప్రజలు ఉడతా భక్తిగా తమ కు తోచిన విధంగా తలా చేయి వేసి ఇప్పటివరకు నడిపిస్తున్నారు. స్వామివారికి ఎలాగైనా నిత్యం దీప దూప నైవేద్యాలకు టీటీడీ తరఫునుంచి కానీ ఎవరైనా దాతల సహకారం గాని అందిస్తే మా రామయ్య కు మేలు చేసిన వారవుతారని వారు వేడుకుంటున్నారు. దాతలు ఎవరైనా నెంబర్కు సంప్రదించగలరు. 9390920347.

## ఆదరణ సేవ ఫౌండేషన్‌లో అన్నదానం





**మధిర, సూర్య మేజర్ న్యూస్:**
మధిర పట్టణం సుశీల డిగ్రీ కాలేజ్ రోడ్ లో ఆదరణ సేవ ఫౌండేషన్ లో శ్రీరాగ రమ్య కల్చరల్ సోషల్ యాక్టివిటీస్ ఆర్గనైజేషన్ అధినేత రమ్య నాయుడు, వారి కుమార్తె లాస్య నాయుడుల సహకారంతో శుక్రవారం ఆదరణ సేవ ఫౌండేషన్ లో వృద్ధుల కి మతిస్థిమితం లేనివారికి ఆహారము పండ్లు మిఠాయిలు అందించారు ఈ సందర్భంగా ఆదరణ ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు నిస్సి రమ్య నాయుడు, లాస్య నాయుడులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతుల సద్వినియోగం చేసుకోవాలి

### -నాచేపల్లి పిఏసిఎస్ చైర్మన్ తన్నీరు సత్యనారాయణ



**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**
ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాచేపల్లి ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం చైర్మన్ తన్నీరు సత్యనారాయణ అన్నారు. శుక్రవారం మండలంలోని నాచేపల్లి గ్రామంలో పిఏసిఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...రైతులు మధ్య దళారులను నమ్మి మోసపోకుండా కొనుగోలు కేంద్రాలకు ధాన్యాన్ని తరలించి ప్రభుత్వం అందిస్తున్న మద్దతు ధరను పొందాలన్నారు. కొనుగోలు కేంద్రంలో సన్న రకం ఏ గ్రేడు ధాన్యానికి క్వింటాకి 2320 రూపాయలు,బి గ్రేడ్ ధాన్యానికి 2300 రూపాయల మద్దతు ధర చెల్లిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సహకార సొసైటీ వైస్ చైర్మన్ రేగళ్ల రవి,సంఘం సభ్యులు నల్లాని మల్లికార్జున్, మందడి భుజంగరావు, మందడి వెంకట రామారావు, పొన్నం శివరాజు,సిరికొండ బ్రహ్మయ్య,గంట జగన్నాథం,ఇన్చార్జి సీఈవో సిహెచ్ వీరబాబు, సంఘ సిబ్బంది బి అశోక్, ఏఈఓ శశిరేఖ,గ్రామ పెద్దలు,రైతులు పాల్గొన్నారు.

## అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘసంస్కర్త జగ్జీవన్ రామ్

### - మాజీ ఎంపీ నామ



**ఖమ్మం:సూర్య మేజర్ న్యూస్**
మాజీ ఉపప్రధాని, అణగారిన వర్గాల అభ్యున్నతికి పాటుపడిన సంఘ సంస్కర్త డాక్టర్ బాబు జగ్జీవన్‌రామ్ జయంతిని పురస్కరించుకుని, ఆయ నను స్మరించు కుంటూ ఘన నివాళులు అర్పిస్తున్నట్లు బిఆర్ఎస్ మాజీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు శుక్రవారం మీడియాకు ప్రకటన విడుదల చేసారు. జగ్జీవన్ రామ్ దళిత, బహుజన వర్గాల హక్కుల పరిరక్షణకు అహర్నిశలు కృషి చేసిన మహనీయుడని నామ కొనియాడారు. ఆయన నిస్వార్థ సేవా భావం, ప్రజలకు చేసిన అనేక సంక్షేమ కార్యక్రమాలు దేశ అభివృద్ధిలో ముఖ్యపాత్ర పోషించాయని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుగ్గా పాల్గొనటంతో పాటు, తన సుదీర్ఘ రాజకీయ జీవితంలో, ఆయన వివిధ మంత్రిత్వ శాఖలను నిర్వహించారన్నారు. అందరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు, కులమత భేదాలకు అతీతంగా సమాజాన్ని నిర్మించేందుకు ఆయన చేసిన కృషిని కొనియాడారు. డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ ఆశయాలను నేటి తరం యువత స్మరించుకుంటూ, సమాజంలో సమానత్వాన్ని, సమగ్ర అభివృద్ధిని స్థాపించేందుకు కృషి చేయాలన్నారు. దేశ సుస్థిర అభివృద్ధికి, సామాజిక న్యాయ సాధనకు ఆయన చూపిన మార్గంలో నడవడం మన బాధ్యతగా నామ పేర్కొన్నారు.

## తెల్ల రేషన్ కార్డులకు సంబంధించి కోతలు తగవు

### -అర్హులైన అందరికీ రేషన్కార్డులు ఇవ్వాలి
### -సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి డిమాండ్



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్:**
తెల్ల రేషన్ కార్డుల జారీకి సంబంధించి రకరకాల కారణాలు చూపి రేషన్ కార్డుల సంఖ్యను తగ్గించేందుకు అధికార-యంత్రాంగం ప్రయత్నిస్తుందని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్ ఆరోపించారు. మారిన కాల మాన పరిస్థితుల్లో యువత ఉపాధి-అవకాశాలు లేక వాహనాలను ఫైనాన్స్లో తీసుకుని కిరాయిల ద్వారా కుటుంబ పోషణ చేసుకుంటున్నారని ఇటువంటి వారికి తెల్లరేషన్ కార్డులను జారీ చేయడంలో వాహనం ఉందనే నిబంధన సరి కాదన్నారు. శుక్రవారం ఈ మేరకు సురేష్ సిపిఐ జిల్లా సమితి పక్షాన ఒక ప్రకటన విడుదల చేశారు. ఉపాధి అవకాశాలు లేని పరిస్థితుల్లో కొందరు జీరో చెల్లింపుపై వాహనాలను తీసుకున్నారని అటువంటి వారికి రేషన్ కార్డు రాదంటూ కొత్త నిబంధనలను తెర మీదకు తీసుకు వచ్చారన్నారు. ప్రభుత్వం ప్రకటించిన గరిష్ట ఆదాయం లోపు ఉన్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డులు ఇవ్వాలని సురేష్ కోరారు. తెల్ల రేషన్ కార్డుల పంపిణీలో తీవ్ర జాప్యం జరుగుతుందని వీలైనంత తొందరగా రేషన్ కార్డులు జారీ చేయాలన్నారు. జిల్లాలో మొక్కజొన్న సాగుకు అనుగుణంగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసి మొక్కజొన్నలను కొనుగోలు చేయాలని ఆయన కోరారు. అననుకూల వాతావరణ పరిస్థితులు ఏర్పడిన నేపథ్యంలో ధాన్యం, మొక్కజొన్నల కొనుగోళ్లకు సంబంధించి ఎక్కువ కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటు సత్వర రవాణాకు చర్యలు చేపట్టాలని సురేష్ కోరారు.

## ఉన్నత చదువులే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలి.....

### -ఘనంగా గ్లోబల్ పాఠశాలలో వార్షికోత్సవ వేడుకలు...





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్...**
మండల కేంద్రంలోని గ్లోబల్ పాఠశాల వార్షికోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జిల్లా విద్యాధికారి సోమశేఖర శర్మ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఉన్నత చదువులే లక్ష్యంగా విద్యార్థులు ముందుకు సాగాలని... ఏకాగ్రత పట్టుదలతో చదివి పదవ తరగతిలో ప్రథమ శ్రేణిలో మార్కులు సాధించాలని సోమశేఖర శర్మ సూచించారు. ఈ వేడుకలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థుల ఆటల పాటలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. సినిమా పాటలకు విద్యార్థులు వేసిన నృత్యాలు చూపరులను ఆకట్టుకున్నాయి. పాఠశాల వార్షికోత్సవంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. తమలో దాగి ఉన్న ప్రతిభను చూపి ఔరా అనిపించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ మహ్మద్ ఇర్షాద్ మాట్లడుతూ గత 15 సంవత్సరాలుగా దినాదినాభి వృద్ధి చెందుతూ విద్యార్థులకు మంచి భవిష్యత్తును అందించడంలో పురోగతిని సాధిస్తున్నామని అన్నారు. పట్టణ ప్రాంత పాఠశాలలకు దీటుగా విద్యను అందిస్తున్నామని, అందుకు పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని అన్నారు. గ్రామీణ ప్రాంత విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్యను అందించాలనే సంకల్పంతో డిజిటల్ తరగతుల ప్రారంభించగా మంచి ఫలితాలు వస్తున్నాయ నిస్తున్నారు. అలాగే విద్యార్థి భవిష్యత్తుకు చక్కటి కేతు చేతి రాత ఎంతో అవసరమని కరస్పాండెంట్ ఇర్షాద్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు కూరపాటి ప్రదీప్, ట్రస్మ జిల్లా అధ్యక్షుడు కాంతారావు, స్టేట్ జనరల్ సెక్రటరీ కె శశిధర్ రెడ్డి, జిల్లా ట్రెజరరీ వై నాచరయ్య, డివిజన్ ప్రెసిడెంట్ శివకృష్ణ, జిల్లా వైస్ ప్రెసిడెంట్ అశోక్ రెడ్డి, స్టేట్ మెంబర్ రామచంద్రయ్య, పాలేరు డివిజన్ సెక్రెటరీ బి శ్రీనివాస్, శ్రీకాంత్, సూరిబాబు, వి6 జిల్లా బ్యూరో ఇన్చార్జ్ ఖధీర్, దిశా బ్యూరో ఇంచార్జ్ సాగర్, వేగినాటి మాధవ్,నవతెలంగాణ బ్యూరో ఇంచార్జ్ శ్రీనివాస్ రెడ్డి, జేవిఆర్ కాలేజ్ ప్రెసిడెంట్ రమేష్, కూసుమంచి మండల రిపోర్టర్లు పెండ్ర, అంజయ్య, గరిణె నాగేశ్వరరావు, గ్లోబల్ స్కూల్ ఉపాధ్యాయులు, పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య స్కూల్లో స్నాతకోత్సవం




**ఖమ్మం సూర్య ఎడ్యుకేషన్ న్యూస్ న్యూస్**
స్థానిక ఖమ్మం జిల్లాలోని శ్రీ చైతన్య స్కూల్ నందు శుక్రవారం యూకేజీ మరియు ఐదో తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు స్నాతకోత్సవం నిర్వహించారు. దీనికి గాను పిల్లలు భవిష్యత్తులో ఇంకా మంచి బహుమతులను అందుకోవాలని, వారి యొక్క తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చాలని, పిల్లలందరూ ఉన్నత స్థాయికి ఎదగాలని డైరెక్టర్ శ్రీవిద్య గారు సందేశం ఇచ్చారు . అనంతరం పిల్లలందరూ చక్కటి నృత్య ప్రదర్శనతో అలరించారు. అనంతరం పిల్లలందరికీ పట్టాలు,ధృవపత్రాలను అంద జేశారు. ఈ కార్యక్రమానికి విద్యాసంస్థల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ , డైరెక్టర్ శ్రీవిద్య , ఏజీఎం చేతన్ , ప్రిన్సిపాల్ నీరజ, ప్రైమరీ అకాడమిక్ కోఆర్డినేటర్ పార్వతి, ప్రీ ప్రైమరీ జోనల్ కోఆర్డినేటర్ గౌతమి,ప్రైమరీ ఇన్చార్జి హారిక, ప్రీ ప్రైమరీ ఇన్చార్జి గీత విద్యార్థినీ,విద్యార్థులు, ఉపాధ్యాయులు, మరియు తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## అర్ధరాత్రి వైన్ షాపులలో చోరీ....

### -డబ్బులతో పాటు మందు బాటిల్ కూడా పట్టుకెళ్లిన వైనం







**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
ఖమ్మం జిల్లా మధిర మండల మడుపల్లి గ్రామంలో రెండు వైన్ షాపులలో గురువారం అర్ధరాత్రి చోరీ జరిగింది. దొంగలు షాపుల్లోకి ప్రవేశించి భారీగా నగదు, మందుబాటిళ్లను అపహరించారు. దొంగలు దాదాపు నలభై వేల రూపాయల నగదు, అలాగే విలువైన మద్యం బాటిళ్లు చోరీ అయినట్లు షాపు యజమానులు గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. సీసీ టీవీ ఫుటేజ్,స్థానికుల వాంగ్మూలాలను ఆధారంగా తీసుకుని పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. గత కొన్ని రోజులుగా మధిర పరిసర ప్రాంతాల్లో దొంగతనాలు పెరుగుతున్న నేపథ్యంలో రాత్రులు పహారా ఏర్పాట్లు చేయాలల్సిన అవసరం ఉందని స్థానికులు భావిస్తున్నారు.

## బ్రిడ్జి పనులను పరిశీలించిన మంత్రి తుమ్మల



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్) –** శ్రీరామనవమి సందర్భంగా ఉత్తర అయోధ్యగా పిలవబడే భద్రాచలంలో జరిగే నవమి ఏర్పాట్లను శుక్రవారం పరిశీలించిన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు తిరుగు ప్రయాణంలో ముత్యాలంపాడు, జిన్నలమడుగు గ్రామాల నుండి ఆయన పట్టుదల కృషితో నిర్మాణ పనులు జరుగుతున్న పూసుకుంట కట్కూరు రహదారి బ్రిడ్జి పనులను ఆయన పరిశీలించారు. పూసుకుంట కట్కూరు రహదారి పనులు మొదలైన నాటినుండి ఆ పనులు పై ప్రత్యేక దృష్టి సారించారు. మారుమూల గిరిజన కొండరెడ్ల గ్రామాలు పూసుకుంట కట్కూరుకు అన్ని సదుపాయాలు ఏర్పాటు చేసేలా మంత్రి తుమ్మల ప్రత్యేక నజర్ వేసి ఎప్పటికప్పుడు పనుల పురోగతిని తెలుసుకుంటూ ఆయన ముఖ్య అనుచరులను కూడా బ్రిడ్జి పనులపై దృష్టి పెట్టాలని ఆదేశాలు జారీ చేసి అధికారులను సమన్వయం చేసి జరుగుతున్న బ్రిడ్జి పనులలో ఎటువంటి అవకతవకలు లేకుండా నూటికి నూరు శాతం నాణ్యతతో పనిచేయాలని అధికారులకు ప్రత్యేకంగా హుకుం జారీ చేశారు. ఆయా గ్రామాల గిరిజన ప్రజలు అన్ని విధాల అభివృద్ధి చెందాలనే లక్ష్యంతో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పట్టువీడని విక్రమార్కుడిలా, మాట ఇస్తే మడెంతిప్పని నాయకుడిగా పేరు గాంచిన ఆయనకు గత 40 సంవత్సరాలుగా సమస్యగా ఉన్న రహదారి నిర్మాణ పనులు పూర్తయిన అనంతరం ఆయన గిరిజనుల కళ్ళల్లో వెలుగులు చూడాలనే దృఢ సంకల్పంతో ఉన్నట్లు తెలుస్తోంది.పనులను పరిశీలించిన వారిలో మాజీ జడ్పీటీసి పైడి వెంకటేశ్వరరావు, ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ కొయ్యల అచ్యుతరావు, చల్లగండ్ల నరసింహారావు, పువ్వాళ్ళ ఉమా, తదితరులు ఉన్నారు.

## దార నగేష్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు




ప్రారంభించిన లక్ష్మణరావు

**కొత్తగూడెం టౌన్ సూర్య( మేజర్‌న్యూస్ )–** జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణంలో ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు ధారా నగేష్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు చేయడం జరిగింది.శ్రీ కళ్యాణి జ్యులువెలరీ సమీపంలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని శుక్రవారం చెక్క లక్ష్మణరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు దార నగేష్ మాట్లాడుతూ వేసవికాలంలో కొత్తగూడెం పట్టణానికి వచ్చే గ్రామీణ ప్రాంత ప్రజలకు మంచినీరు సౌకర్యం కల్పించేందుకు చలివేంద్రం ఏర్పాటు చేసామన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ కమిటీ ప్రధాన కార్యదర్శి కొదుమూరి సురేష్, కార్యనిర్వాహణాధికారి గునిపాటి సుధాకర్, కోశాధికారి నరేంద్రుల రిషి కుమార్, కూర ప్రసాద్,దివ్య ట్రెండ్ రమణ,కోయడ నాగేష్,తోటి ఆర్యవైశ్యులు కేస రమేష్, దొంతుల రాజేశ్వరరావు, డాక్టర్ పూర్ణ చందర్రావు, కూర శ్రీధర్,మిట్టపల్లి పాండయ్య , చుంచుపల్లి మండల మహాసభ అధ్యక్షులు వారణాసి సురేష్ , పసుమర్తి శ్రీనివాస్ (ఎస్.కె.ఆర్ జూలరీస్ అధినేత ) పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లో ఆంగ్ల మాధ్యమాన్ని మరింత బలోపేతం చేయాలి



**చుంచుపల్లి,సూర్య (మేజర్ న్యూస్)–** ప్రభుత్వ బడుల్లో ఆంగ్ల మాధ్యమాన్ని మరింత బలోపేతం చేయాలని ప్రధానోపాధ్యాయురాలు మధురవాణి పేర్కొన్నారు. శుక్రవారం పాత కొత్తగూడెం గవర్నమెంట్ హైస్కూల్లో కొత్తగా పదోన్నతి పొందిన ఆంగ్ల ఉపాధ్యాయుల రెండు రోజుల వృత్యాంతర శిక్షణ ముగింపు కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో కోర్సు డైరెక్టర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు మధురవాణి, ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా)భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు లయన్ షేక్ దస్తగిరి లు హాజరై మాట్లాడారు.నిపుణులైన జిల్లా ఆంగ్ల రిసోర్స్ పర్సన్స్ బోధనలో నేర్పించిన మెలకువలు, ఆంగ్ల వ్యాకరణం, ప్రొఫెషనల్ డెవలప్మెంట్ వంటి అంశాలను ఆంగ్ల ఉపాధ్యాయులు తరగతి గదిలో పాటించడం వల్ల విద్యార్థుల్లో ఆంగ్లం అంటే భయం పోగొట్టి ఆంగ్లాన్ని సులువుగా బోధించవచ్చు న్నారు.ప్రభుత్వ బడులలో ఆంగ్ల మాధ్యమాన్ని మరింత బలోపేతం చేయుటకు ఈ శిక్షణ ఎంతో ఉపయోగపడతా యన్నారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తరపున కోర్సు డైరెక్టర్ మధురవాణితో పాటుగా జిల్లా ఆంగ్ల రిసోర్స్ పర్సన్స్ లయన్ డాక్టర్ షేక్ మీరా హుస్సేన్, కర్లపూడి సైదులు, గుగులోతు రమేష్, చెరుకుపల్లి మురళి లను శాలువాలతో బొకేలతో ఘనంగా సన్మానించారు. శిక్షణలో పాల్గొన్న కొత్తగా పదోన్నతి పొందిన ఆంగ్ల ఉపాధ్యాయులకు పెన్నులను బహుకరించారు.ఈ సందర్భంగా పాల్గొన్న టీచర్స్ రెండు రోజుల ట్రెనింగ్ పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. కొత్తగా ప్రమోట్ అయిన తమకు హైస్కూల్లో విద్యార్థులకు బోధించేటప్పుడు ఎదురయ్యే ఎన్నో సమస్యలకు పరిష్కార మార్గాలు ఈ ట్రెనింగ్‌లో తెలిశాయన్నారు. ఈ కార్యక్రమంలోఆంగ్ల ఉపాధ్యాయులు గౌరీ శంకర్ ,రవి శర్మ , జ్యోతి కుమార్, పద్మావతి, విజయ రత్న శ్రీ, హేమలత, సిహెచ్ రమేష్, వేణుగోపాల్, తదితరులు పాల్గొన్నారు.

## పివి ఆశ్రమ పాఠశాల హెచ్ఎం, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి



**అశ్వారావుపేట సూర్య, (మేజర్‌న్యూస్)–** మండలంలోని సున్నంబట్టి ఆశ్రమ పాఠశాల ప్రాంతంలో ఉన్నటువంటి పివి ప్రాజెక్ట్ ఆశ్రమ పాఠశాలను ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్ రామ్ చరణ్, బొడెబోయిన సాయి శుక్రవారం సందర్శించి ఆశ్రమ పాఠశాలలో మూలుగుతున్న సమస్యలను వెలికి తీశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్థానిక హెచ్ఎం, టీచర్లు, వర్కర్లు, వాచ్మెన్ ఎవరూ లేకుండా విద్యార్థులను పట్టించుకోకుండా భోజనం మెనూ ప్రకారం లేకుండా నామమాత్రం పెట్టి ఆడుకోమని ఆశ్రమ పాఠశాలను మధ్యాహ్నం ఒకటి దాటితే గాలికి వదిలేస్తున్నారు అని అన్నారు. పిల్లలకు అందిస్తున్న ఆహారం కూడా మెనూ ప్రకారం అందించడం లేదన్నారు. విద్యార్థులకు వాష్ రూమ్స్ కూడా వాడటానికి అనుగుణంగా లేవన్నారు. టాయిలెట్ వాష్ రూమ్ లకు వెళ్లాలంటే డబ్బా పట్టుకొని పిల్లలు వెనక నుండి ఆశ్రమ పాఠశాల గోడ దూకి వెళ్తున్నారన్నారు. అడగడానికి సదరు ప్రధానోపాధ్యాయులు, వార్డెన్, ఉపాధ్యాయ సిబ్బంది, వర్కర్లు, కనీసం వాచ్మెన్ కూడా మధ్యాహ్నం 1 దాటితే అందుబాటులో ఉండడం లేదన్నారు. ఏ ఉపాధ్యాయులు కూడా కోటర్స్ లో ఉండడం లేదన్నారు. విద్యార్థులను మధ్యాహ్నం సమయంలో మండుటెండలో గ్రౌండ్ లోను, ఆశ్రమ పాఠశాల ప్రాంగణంలో పిల్లలు ఇష్టానుసారంగా బయట తిరుగుతూ గొడవలు పడుతున్నారన్నారు. కనీసం వాచ్‌మెన్ కూడా కాపలాకి ఉండకపోవడం చాలా దుర్మార్గం అన్నారు. కావున ప్రధానోపాధ్యాయులు, సదరు నిర్వహణ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## 108 సిబ్బంది ఆధ్వర్యంలో వైద్యాధికారి సంఘమిత్రకి జన్మదిన వేడుకలు




**ఆళ్లపల్లి సూర్య (మేజర్ న్యూస్) –** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక వైద్యశాల వైద్యాధికారిగా విధులు నిర్వహిస్తున్న డాక్టర్ సంఘమిత్ర పుట్టినరోజు పురస్కరించుకొని 108 సిబ్బంది పరమ సునీల్ కుమార్ భాగ్యమ్మ , బబుల్ , ఆకాష్ వైద్యశాలలో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వారితో కేక్ కట్ చేపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యాధికారిగా విశేష సేవలు అందిస్తున్నటువంటి డాక్టర్ సంఘమిత్ర ఇలాంటి వేడుకలు మరెన్నో జరుపుకోవాలని ఈ సందర్భంగా అభిలాషించారు. అత్యంత మారుమూల ప్రాంతమైన ఆళ్లపల్లి మండలంలో విధులు నిర్వహిస్తూ ఆరోగ్య శిబిరాలు ఏర్పాటు చేస్తూ గిరిజనులకు అత్యంత చేరువలో వైద్య సేవలు అందిస్తూ తన వృత్తి ధర్మాన్ని నిర్వహిస్తున్నటువంటి వైద్యురాలు సంఘమిత్ర ఈ ప్రాంతంలో ఉండటం చాలా గర్వకారమన్నారు. మునుముందు జిల్లా వైద్యాధికారిణిగా ఆమె పదోన్నతి పొంది గిరిజన ప్రాంత ప్రజలకు ఎంతో మేలు చేయాలని అభిలాషిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గౌతమి స్కూల్‌లో కాళికాంబ సప్తశతి పద్య గళార్చన



**అశ్వారావుపేట, సూర్య (మేజర్‌న్యూస్)–** స్థానిక గౌతమి స్కూల్ లో పద్యగళార్చన కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి విరచిత కాళికాంబా సప్తశతిలోని 701 పద్యాలను 100 నిమిషాలలో గౌతమి స్కూల్ విద్యార్థులు ఆలపించి అలరించారు. పాఠశాల కరస్పాండెంట్ కొఠారు చలపతిరావు అధ్యక్షతన జరిగిన ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ప్రముఖ సాహితీవేత్త డాక్టర్ సిద్ధాంతపు ప్రభాకరాచార్యులు పాల్గొని ప్రసంగించారు. మనిషి జీవనవిధానం, తల్లిదండ్రుల పట్ల, గురువుల పట్ల చూపించవలసిన గౌరవాన్ని గురించి, సమాజం పట్ల అనుసరించవలసిన బాధ్యతలను గురించి వీరబ్రహ్మేంద్రస్వామి అలవోకగా ఆటవెలది పద్యాలతో పండితులకు, పామరులకు తేలికగా అర్థమయ్యేరీతిలో కాళికాంబాసప్తశతిలో వివరించారని వాటిని అనుసరిస్తే మనిషి ఉన్నతునిగా కీర్తిని పొందవచ్చునని విద్యార్థి దశ నుండి ఈ విధమైన పద్ధతులను అనుసరింపచేయడం, పద్యాలను నేర్పించడానికి పాఠశాల నిర్వాహకులు, ఉపాధ్యాయుల కృషి అభినందనీయమని అన్నారు.

## టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగ విరమణ ఉద్యోగులకు ఘన సన్మానం



**కొత్తగూడెం సింగరేణి, సూర్య(మేజర్ న్యూస్)–** టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో కేంద్ర కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. దీనిలో భాగంగా టీబీజీకేఎస్ ఆధ్వర్యంలో సింగరేణి ఉద్యోగ విరమణ చేస్తున్న బెల్లంపల్లికి చెందిన మల్లోజి శ్రీనివాసరావు , శ్రీరాంపురంకు చెందిన పెంటెం లక్ష్మణ్‌కు ఉద్యోగ విరమణ చేస్తున్న సందర్భంగా టీబీజీకేఎస్ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కుసాన వీరభద్రం, స్టేట్ చీఫ్ జనరల్ సెక్రెటరీ కాపుకృష్ణ ఆధ్వర్యంలో వారికి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వారి శేష జీవితం సుఖ సంతోషాలతో, కుటుంబ సమేతంగా ఆరోగ్యంగా ఉండాలని వారు ఆకాంక్షిస్తూ , వారి సేవలను సంఘానికి ఉపయోగించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో టీబీజీకేఎస్ అధ్యక్షులు రాజిరెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ రామ్మూర్తి , జనరల్ సెక్రెటరీ సురేందర్ రెడ్డి, భూపాలపల్లి వైస్ ప్రెసిడెంట్ బడిగల సమ్మయ్య పాల్గొన్నారు.

# చిరుమల్ల యూత్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా కళ్యాణ మహోత్సవం



**కరకగూడెం, సూర్య (మేజర్ న్యూస్) –** మండలంలోని చిరుమల్ల గ్రామంలో ఉన్నటువంటి రాములువారి దేవస్థానం లో సీతారాములు వారి కల్యాణం స్వంత ఖర్చుతో జరిపించడానికి చిరుమల్ల యూత్ ముందుకు రావడం జరిగింది. ఎన్నడూ చూడని విధంగా ఈ సారి కొత్తగా సీతారాములు వారి పెళ్లి పత్రికలు 500 ప్రింట్ చేప్పించడం జరిగింది మొదటి కల్యాణ పత్రిక భద్రాచలం లో సీతారామచంద్రులు స్వామి వారి దర్శించుకొని స్వామి వారి దగ్గర పెట్టి రావడం జరిగింది. చుట్టు పక్కన ఉన్న గ్రామంలో ఇవ్వడం జరిగింది.ఈ సారి నుంచి రాములువారి కల్యాణం పెద్దఎత్తున జరిపించడానికి చిరుమల్ల యూత్ నిర్ణయం తీసుకున్నారు. అందరూ తప్పకుండా సీతారాములు వారి కల్యాణానికి రావాలని కోరారు.

# భద్రాచలంలో పర్యటించిన తుమ్మల

గోదావరి అరకట్ట నిర్మాణ పనులపై ఆరా తీసిన మంత్రి తుమ్మల

పనులు వెంటనే పూర్తి చేయాలి

నిర్లక్ష్యం వహిస్తే వేటు తప్పదు





**భద్రాచలం సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగా నిర్మాణంలో ఉన్న కరకట్ట పనుల ఎందుకు పూర్తి కాలేదని ఇరిగేషన్ ఎస్ సి పై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మండిపడ్డారు.భద్రాచలం గోదావరి కరకట్ట నిర్మాణం పనులు వెంటనే పూర్తి చేయాలి ఆదేశించారు.. శుక్రవారం సుభాష్ నగర్ కూనవరం రోడ్డులోని కొత్తగా నిర్మాణం చేపడుతున్న స్లూయిస్ పనులను ఆయన పరిశీలించారు. ఏడాది కాలం నుండి పనులు సరిగా జరగడం లేదని జరగకపోవడానికి కారణం తెలపాలని ఎస్సీలపై ఆయన మండిపడ్డారు. మే నెల 31 నాటికి పనులు కంప్లీట్ చేయాలని నిర్లక్ష్య వద్దని అన్నారు.ఈ ఏడాది గోదావరి వరదలు నాటికి భద్రాచలం పట్టణం ప్రజలు ఎవరు ఇబ్బందులు ఎదుర్కోవద్దని సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు నేషనల్ హైవే అధికారులు సమన్వయంతో పనులు తక్షణమే పూర్తి అయ్యేలాగా సీరియల్ చేపట్టాలని మంత్రి సూచించారు.పాత కరకట్ట స్లూయిస్ పాయింట్ నుండి ఇప్పుడు నిర్మాణం జరిగే కరకట్టవరకు ఎత్తు పెంచాలని పర్మనెంట్‌గా హెవీ మోటార్లు అమర్చాలని, ఇప్పుడు నీరు తోడేదానికి ఆటోమేటిక్ మోటర్లను ఉండేలాగా చూసుకోవాలన్నారు. కరకట్ట నిర్మాణం పనులకు ఏమైనా అడ్డంకులు ఉంటే శ్రీరామనవమి అనంతరం జిల్లా కలెక్టర్ ను సంప్రదించి సమస్య పరిష్కరించుకొని వెంటనే పనులు ప్రారంభించి పూర్తి చేయాలని సూచించారు. నిర్లక్ష్యం వహించే ఎస్సీలు డీఈలపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అటవీశాఖ అభివృద్ధి సంస్థ చైర్మన్ పోదెం వీరయ్య, భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకట్రావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్, ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్, ఎస్పీ రోహిత్ రాజ్, ఇరిగేషన్, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలను అమలు చేయాలి

ప్రజలకి ఇచ్చిన హామీలు అమలు కోసం ఇంటింటికి సిపిఎం

కొత్తగూడెం టౌన్ లో నేటి నుంచి సంక్షేమ పథకాలు అమలుకై సర్వేలు

సిపిఎం రాష్ట్ర నాయకులు ఏజె రమేష్




**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)–** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం లోకి వచ్చే ముందు అనేక హామీలను గుప్పించిన రాష్ట్ర ప్రభుత్వం ఆరు గ్యారంటీలను కచ్చితంగా అమలు చేస్తామని ప్రకటించి ప్రజా పాలన ,ప్రజాస్వామ్య యుతంగా నిర్వహించడం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ఇచిన మాట నిలబెట్టుకోవాలని లేదంటే. ఈ ఆరు గ్యారంటీ లతో పాటు, ఇతర సంక్షేమ పథకాలు, స్థానిక సమస్య లపై సిపిఎం ఆధ్వర్యంలో సమస్య ల అధ్యయన యాత్ర ను నిర్వహిస్తున్నామని దీనిని జయప్రదం చేయాలనీ సిపిఎం రాష్ట్ర నాయకులు ఏజె రమేష్ పిలుపునిచ్చారు.శుక్రవారం కొత్తగూడెం సీపీఎం ఆఫీస్ మంచికంటి భవన టౌన్ పార్టీ సభ్యుల మండల స్థాయి వర్క్ షాప్ భూక్యా రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ వర్క్ షాప్ ను ఉద్దేశించి ఏజె రమేష్ మాట్లాడుతూ పార్టీ రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఈ అధ్యయన యాత్ర లు జరుగుతున్నాయని అందులో భాగంగానే కొత్తగూడెం పట్టణంలోలో ఉన్న వార్డు, గ్రామాల్లో ఈ యాత్ర లు జరుగుతాయని ఈ సందర్బంగా ఇంటింటికి సిపిఎం పార్టీ నాయకులు వెళ్లి సంక్షేమ పథకాల అమలు తీరుపై సర్వేలు నిర్వహిస్తామన్నారు. గడచిన ఏడాదిన్నర పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన హామీలు అమలు తీరుపై సర్వే అనంతరం .. బస్తీల్లో ప్రదర్శనలు, నిరసన కార్యక్రమం లు, జిల్లా,రాష్ట్ర వ్యాప్త ఉద్యమ కార్యాచరణ ఉంటుందని ప్రజలందరూ దీనిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజలకిచిన హామీలు అమలు కాకుంటే ఇక కాంగ్రెస్ ప్రభుత్వనికి ఉద్యమ సెగలు తగిలే కాలం ఆసన్నమైందని ఆయన హెచ్చరించారు. ప్రజల వద్దకు సిపిఎం ప్రతినిధులు వచ్చినప్పుడు ప్రజలు వాస్తవాలను తెలియజేయాలని, ప్రజలలో ఉన్న అనేక సమస్యలు పరిష్కరించాలని ప్రజా పోరాటాలను ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ వర్క్ షాప్ లో సిపిఎం పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు నందిపాటి రమేష్, పట్టణ కమిటీ సభ్యులు జూనుమల్ల నాగేష్, అప్పికట్ల జయశ్రీ, ఆవుల శ్రీరాములు, అన్నవరంపు ఇందిరా, నాగకృష్ణ , శాఖ కార్యదర్శులు, పార్టీ సభ్యులు సానుభూతిపరులు తదితరులు పాల్గొన్నారు.

# పూబెల్లిలో అకాల వర్షానికి తడిచిన మొక్కజొన్నలు





గుండె నొప్పితో పొలం లోనే పడిపోయిన మహిళ రైతు

మహిళకు విరిగిన వైద్య సహాయం అందించాలి సిపిఎం డిమాండ్

**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు మండలం జిల్లా కలెక్టర్ పైలట్ గ్రామంగా ప్రకటించిన పూబెల్లి గ్రామంలో కురిసిన అకాల వర్షాలకు రైతులు పండించిన మొక్కజొన్నలు చేతికి వచ్చిన పంట వర్షాలకు తడిచి నానిపోయి నీళ్ల పాళ్ళు అయినా పరిస్థితి ఏర్పడడంతోఈ విషయం తెలిసిన సిపిఎం జిల్లా,ఇల్లందు మండల అబ్దుల్ నబి, మండల కార్యదర్శి ఆలేటి కిరణ్, నాయకులు తాళ్లూరి కృష్ణ, వజ్జ సురేష్‌లు శుక్రవారం పూబెల్లి గ్రామాన్ని సందర్శించి తడిచిన మొక్క జొన్నలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సుమారుగా 100ఎకరాల పైబడి 23 మంది రైతుల భూముల్లో మొక్క జొన్నలు యేసంగి గా పండించ్చారని మొక్కలు అరబెట్టి మార్కెట్ కు తరలించే సమయంలో అకాల వర్షం వచ్చి రైతుల ఆశలపై నీళ్లు జల్లిందని అన్నారు. పూబెల్లి గ్రామంను పైలట్ గ్రామంగా ఇప్పటికే ప్రకటించటం జరిగిందని జిల్లా కలెక్టర్ ఆదివాసీలను అభివృద్ధిలోకి తీసుకరావాలని, ఆర్థికంగా బలోపేతం చేయాలనే ఆలోచనతో రైతులను ప్రోత్సహించి యేసంగి పంటలు వేయాలని ఆదివాసీ రైతుల భూముల్లో బోర్లు వేయించ్చారని అందులో భాగంగానే యేసంగి పంటను పూబెల్లి గ్రామ గిరిజనులు సాగు చేసారని కానీ అకాల వర్షం వారి ఆశలను అడియాషాలు చేసిందని అన్నారు. తక్షణమే అధికారులు తడిచిన మొక్క జొన్నలను పరిశీలించి రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రైతులను ఆదుకోవాలని కోరారు.నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు.

**మహిళ రైతు కల్తీ కోటమ్మను పరామర్శించిన సిపిఎం నాయకులు**

తడిచిన మొక్క జొన్నలని వారి చేనులోనే చూసి కల్తీ కోటమ్మ అనే మహిళ రైతు గుండె నొప్పితో వారి చేనులోనే కూలి పోయిందని ఆ రాత్రి వర్షంలోనే హుటా హుటిన ఇల్లందు ప్రైవేట్ హాస్పిటల్‌కు తీసికెల్లగా వైద్య చికిత్స అందించడం జరిగిందన్నారు. ప్రభుత్వం ఆ మహిళకు మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమం లో సిపిఎం నాయకులతో పాటు, రైతులు మూతి రాజశేఖర్, కల్తీ శంకరయ్య, కల్తీ రామకృష్ణ,కోర్స భాస్కర్, ఊకె అఖిల్, చీమల ఎర్రయ్య, కల్తీ కృష్ణ, కల్తీ హనుమంతు, బొల్లి వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

# మానవ జీవిత మర్మాన్ని తెలిపే ఖురాన్ అవతరించిన మాసం రంజాన్ మాసం





షేఖ్ అబ్దుల్ బాసిత్, జమాతే ఇస్లామి హింద్

**చుంచుపల్లి, సూర్య(మేజర్ న్యూస్)–** సృష్టికి సృష్టి కర్త ఎవరో తెలుపుతూ, చావు పుట్టుకల నడుమ మానవ జీవిత మర్మాన్ని తెలియజేసే పవిత్ర ఖురాన్ గ్రంథం అవతరించిన నెల రంజాన్ నెల అని జమాతే ఇస్లామి హింద్ అధ్యక్షుడు షేఖ్ అబ్దుల్ బాసిత్ అన్నారు. పవిత్ర శుక్రవారం సందర్భంగా చుంచుపల్లి మండలం, రుద్రంపూర్ గ్రామం లోని "మస్జీద్–ఏ–ఖుబా"లో ఆయన మాట్లాడుతూ, మన ఈ జీవితం శాశ్వతం కాదని, ఇక్కడ మనకు లభించిన హోదా, ధనం, సంతానం, జ్ఞానం ప్రతిది ఒక పరీక్ష కోసమని, వాటిని మంచి కోసం, సాటి మానవుల హితం కోసం సద్వినియోగం చేసుకోవాలని కోరారు.సకల చెడులకు దూరంగా ఉంటూ,కపటం ద్వేషం పైగా ప్రకోపం, కల్మషం లేని మంచి మానవతా విలువలు కలిగిన మంచి మనిషిగా మలచడం కోసమే రంజాన్ ఉపవాసాలు అని తెలిపారు.మనందరికీ దేవుడు ఒక్కడే అని, మనసంతా పరస్పరం సోదరులం అని, సాటి వారికి కష్టం నష్టం కలిగించకుండా జీవించడమే నిజమైన దైవభక్తి అని తెలిపారు.ఖురాన్ మానవులందరి కోసం అవతరించింది అని, దాని బోధనలకు అనుగుణంగా జీవిస్తే ఇహపరాల సాఫల్యం సిద్ధిస్తుందని అని అన్నారు.ఈకార్యక్రమంలో మస్జీద్ ఇమామ్ మౌలానా మజహర్, మస్జీద్ అధ్యక్షుడు అజీజ్ ఖాన్, సోనూ, అజహర్, షబ్బీర్, షమీం, షాకీర్, సలీం తదితరులు పాల్గొన్నారు.

# కోల్ ఇండియా డ్రెస్ కోడ్ కమిటీ సమావేశంలో కీలక నిర్ణయాలు

### కార్మిక సంఘాల నాయకులతో చర్చలు సఫలం

**కొత్తగూడెం సింగరేణి సూర్య( మేజర్ న్యూస్)-** బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులు, అధికారుల డ్రెస్ కోడ్ నిర్ణయించడానికి ఏర్పడిన కమిటీ సమావేశం ఈనెల2వ తేదీ ఢిల్లీలోని స్కోప్ కాంప్లెక్స్‌లో జరిగింది. సమావేశానికి హాజరైన యూనియన్ ప్రతినిధిల సూచనలు సలహాలప్రకారం నిర్ణయించడం జరిగింది.జనరల్ అసిస్టెంట్ నుండి చైర్మన్ కోల్ ఇండియా వరకు ఒక డ్రెస్,ఒక రంగు ఉండాల్సిందేనని పేర్కొంది.పురుషులకు నేవీ బ్లూ ప్యాంటు, స్కై బ్లూ షర్ట్, మహిళా సిబ్బందికి మెరూన్ కలర్ కుర్తీ, నల్ల సల్వార్, దుపట్టా, అంచుతో మెరూన్ బ్యాక్‌గ్రౌండ్ చీర, నల్ల బ్లౌజ్లు ఉండాల్సిందేనని పేర్కొంది.కాంట్రాక్టు కార్మికులకు కూడా దుస్తుల కోడ్ వర్తింపజేయాలి, టెండర్ నిబంధనలలోనే దీనికి నిబంధన ఉండాలని,దుస్తుల ధరను అందరికీ ముందుగానే అందుబాటులో ఉంచాలని ఆ తర్వాత కార్మికుడు దుస్తులు కొనుగోలు చేసి బిల్లు సమర్పించాలని పేర్కొంది.బట్టలను యాజమాన్యం కొనుగోలు చేయకూడదని, లేకుంటే నాణ్యతను కాపాడుకోవడం కష్టమవుతుందని,అతనికి వాషింగ్ అలవెన్స్ కూడా ఉండాలని చదువు సమావేశం నిర్ణయించింది. పేర్కొన్న అంశాలన్నీ దాదాపుగా అంగీకరించబడం జరిగిందని, కార్మిక వర్గానికి నచ్చిన విధంగా డ్రెస్ ఫాబ్రిక్ లేదా రెడీమేడ్ కొనుగోలు చేయవచ్చునని, కార్మికులు ఉద్యోగులు అధికారుల ఏదైనా నిర్దిష్ట కంపెనీ,ఫాబ్రిక్ నుండి మాత్రమే వస్త్రాన్ని కొనుగోలు చేయాల్సిందేననిరేమండ్, రామ్‌రాజ్ కాటన్, అరవింద్ లిమిటెడ్, లూయిస్ ఫిలిప్, వర్ధమాన్ టెక్స్‌టైల్, బ్లాక్ బెర్రీ, విస్పాన్ ఇండియా, ట్రైడెంట్ గ్రూప్ మొదలైన వాటి నుండి దుస్తులను కొనుగోలు చేయాల్సి ఉంటుందని సమావేశం పేర్కొంది.మహిళల చీర లేదా సూట్, చెప్పులు మొదలైన వాటికి సాక్స్‌తో కూడిన




రెండు సెట్ల డ్రెస్ షూలు. సం.రానికి ఒకసారి రూ.10500.00 వాషింగ్ అలవెన్స్ నెలకు రూ.185.00లు చెల్లించడానికి యాజమాన్యం అంగీకరించిందని కార్మిక సంఘాల నాయకులు తెలిపారు. ఈ సమావేశంలో తీసుకున్న నిర్ణయాలనుతదుపరి సమావేశంలో దీనిపై నిర్ణయం తీసుకునే అవకాశం ఉంటుందని తెలిపారు.తదుపరి సమావేశం ఏప్రిల్ 7న కోల్‌కతాలో జరగనుందని,ఆ సమావేశంలో ముసాయిదాను ఖరారు చేసి, బోర్డు నిర్ణయం కోసం నివేదికను అందించడం జరుగుతుంది అని తెలిపారు. ఈ సమావేశంలో ఎంసీఏల్ డైరెక్టర్ (హెచ్ ఆర్) కేశవ రావు, డైరెక్టర్ ( హెచ్ ఆర్) డబ్ల్యూ సి ఎల్ శరద్ పాండే, సిఐఎల్ జిఎం( ఎస్ అండ్ ఆర్) కార్తికేయన్, సిఐఎల్ జిఎం (ఎం అండ్ఎం) మముద్ అలీ, జిఎం ఫైనాన్స్ ఎస్ ఇ సి ఎల్ రోంటి బసు, గౌతమ్ బెనర్జీ, జిఎం హెచ్ ఆర్ సిఐఎల్ సుజీత్ సింగ్, రంజన్ సింగ్ (బిఎంఎస్), మన్తోజయ్ కుమార్ వినయ్ సింహా హెచ్ఎంఎస్ అజయ్ సింహా ఏఐటీయూసీ మంతోష్ తాయే (సీఐటీయూసి) పాల్గొన్నారని సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు ప్రధాన కార్యదర్శి మందా.నరసింహారావు సమావేశ నిర్ణయాలను వివరించారు.

# టీం సంభవ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అంగన్వాడి కేంద్రానికి కూర్చిల వితరణ







**లక్ష్మీదేవిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** మండలపరిధిలోని గట్టుమల్ల పంచాయతీ గంగమ్మ కాలనీ అంగన్వాడి కేంద్రమునకు టీం సంభవ ఫౌండేషన్ హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నదీమ్,యాసిన్ వారి ఆర్థిక సహకారంతో రంజాన్ పండగను సందర్భంగా 30 కూర్చిలను ప్రాజెక్టు సిడిపిఓ లక్ష్మీ ప్రసన్న చేతులమీదుగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీ ప్రసన్న మాట్లాడుతూ అంగన్వాడీ సెంటర్లో పిల్లలకు గర్భిణీలకు బాలింతలకు పౌష్టిక ఆహారం అందించే విధంగా అంగన్వాడీ కేంద్రాలు అభివృద్ధి చెందుతున్నాయన్నారు. అంగన్వాడీ కేంద్రాలకు కుర్చీలను వితరణ అందించిన టీం సంభవ ఫౌండేషన్ హైదరాబాద్ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ వాలంటీర్ సెక్టార్ సూపర్వైజర్ శారద, అంగన్వాడీ టీచర్ జ్యోతి, ఏఎల్ఎంఎస్‌సి కమిటీ సభ్యులు, పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీ కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్టలో పాల్గొన్న మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే జారె





**దమ్మపేట,సూర్య(మేజర్ న్యూస్) :** మండల పరిధిలోని గొర్రెగుట్ట గ్రామంలో కోదండ రామాలయంలో నూతనంగా కోదండ రామస్వామి విగ్రహ ప్రతిష్టా మహోత్సవంలో ఆలయకమిటీ, గ్రామస్తుల ఆహ్వానం మేరకు ముఖ్య అతిధిలుగా రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు పాల్గొన్నారు. అదేవిధంగా సతీసమేతంగా స్థానిక ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు స్థానిక నాయకులు ప్రజాప్రతినిధులు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయూసీ ఆధ్వర్యంలో అంగన్వాడీ టీచర్స్ నిరసన





### 10 నెలల గా మినీ అంగన్వాడీ టీచర్లు పూర్తి వేతనాలు ఇవ్వకుండా ప్రభుత్వం ఎగణామం

### మంత్రి సీతక్క తొలి సంతకం అమలకు మోక్షం లేదా??

### ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ విమర్శ

**కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-** తెలంగాణ రాష్ట్రంలో ఐసీడియస్‌లో మినీ అంగన్వాడీ కేంద్రాలు లో పని చేస్తున్న టీచర్స్ రెండు రకాల పనులు వర్కర్ పని, టీచర్స్ పనులు చేస్తున్న సందర్భంగా అనేక పోరాటాలు నేపథ్యంలో బి ఆర్ ఎస్ ప్రభుత్వం హయాంలో లో 24 రోజుల సమ్మె భాగంగా కెసిఆర్. మంత్రి సత్యవతి రాథోడ్ ముఖ్యమంత్రి 4వేల మినీ కేంద్రాలు మెయిన్ కేంద్రాలు గా ప్రమోట్ చేస్తూ కేంద్రం ప్రభుత్వం కి లేఖ ఇచ్చి అనుమతి పొందిన సమయం లో ఎన్నికలు కోడ్ రావటం ప్రభుత్వం మార్పు జరిగి నూతన కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావటం తో ఐసీడియస్ శాఖ మంత్రి సీతక్క ప్రమాణం అనంతరం తొలి సంతకం మినీ అంగన్వాడీ కేంద్రాలుని మెయిన్ సెంటర్‌లగ ప్రమోట్ చెసి జీవో ఇచ్చి అట్టి పదోన్నతి పొందిన వారికీ మంత్రులు, ఎమ్మెల్యేలు చేతులు మీదుగా ప్రమోషన్ కాపీ లు అందించారు. పెరిగిన వేతనం 4 నెలలు పాటు రూ 7650 నుండి రూ 13650 లు పెంచి ఇచ్చారని ఆ తరువాత నుండి గత 10 నెలలు గా పెంచిన జీతం రూ 13650 ఇవ్వకుండా మల్ల హాఫ్ జీతం రూ 7650లు ఇస్తున్నారని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి నరాటి ప్రసాద్ ప్రభుత్వం తప్పుడు చర్యల ను తప్పు బట్టారు.మంత్రి సీతక్క తోలి సంతకం కి ప్రభుత్వం లో విలువ లేదా అని ప్రశ్నించారు,తక్షణమే పెండింగ్ జీతాలు ఏరియర్స్‌తో పాటు ప్రతి నెల నెల పెరిగిన గౌరవ వేతనం అమలు పర్చాలని ప్రభుత్వం కి విజ్ఞప్తి చేశారు.బిల్ ఓ డ్యూటీ రద్దు చేయాలి అని కేంద్ర. రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలని జిఓను అమలు పర్చాలి అని, పెండింగ్ బిల్స్ తక్షణమే చెల్లించాలని కోరారు.ఈ సందర్భంగా కలెక్టర్ కి. జిల్లా ఐసీడియస్ పిడి కి సమస్యలు పై వినతి పత్రం అందించారు.ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు గోనే మణి. జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డి అరుణ, విజయ, సరస్వతి.భారతి, నీరజ, వినోద, లలిత, సరోజని, తదితరులు పాల్గొన్నారు.

# చికెన్ షాపు యజమానిని బెదిరించిన ఇద్దరు విలేకరులపై కేసు నమోదు

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్ )** మండల కేంద్రం చంద్రుగొండ క్రాస్ రోడ్డు వద్ద శ్రీలక్ష్మి తిరుపతమ్మ తల్లి చికెన్ సెంటర్ నడుపుతున్న బోడా శ్రీను ను బెదిరించిన ఇద్దరు విలేకరుల పై జూలూరుపాడు పోలీసులు కేసు నమోదు చేసారు.జూలూరుపాడు ఎస్సై బాదావత్ రవి వివరాలను వెల్లడించారు.గుండెపుడి గ్రామానికి చెందిన బోడా శ్రీను మండల కేంద్రంలో చికెన్ సెంటర్ నడుపుతున్నాడని,అతని షాపు వద్దకు తంబర్ల నరసింహారావు,కంచె పోగు నరసింహారావు అనే వ్యక్తులు అక్రమంగా ప్రవేశించి తాము విలేకరులమని చెప్పి,తమ వద్ద ఉన్న సెల్ ఫోన్ తో వీడియోలు చిత్రికరిస్తూ చనిపోయిన కోళ్లను,పురుగుల పడ్డ కోళ్లను,రోగాలతో ఉన్న కోళ్లను అమ్ముతున్నావని పేపర్లో రాస్తామని,ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేస్తామని బెదిరించారని,10 వేల రూపాయలు ఇవ్వాలని,లేని పక్షంలో వార్త ను ప్రచురిస్తామని సుమారు 30 నిమిషాలు షాపులో నుండి బయటకు రాకుండా చేశారని,తన చికెన్ షాప్ గురించి అసత్య ప్రచారం చేస్తామని,తనను షాపులో నుండి బయటకు రాకుండా చేసిన ఇరువురిపై చట్టరీత్య చర్యలు తీసుకోవాలని బోడ శ్రీను ఫిర్యాదు చేసాడని ఎస్సై రవి పేర్కొన్నారు.శ్రీను ఫిర్యాదు మేరకు తంబర్ల నరసింహారావు,కంచెపోగు నరసింహారావు లపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై రవి తెలిపారు.

# పేదలు లేని రాజ్యం కోసం పోరాటాలు చేద్దాం

### దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకై కృషి చేద్దాం

### సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్.

**కొత్తగూడెం టౌన్,సూర్య(మేజర్ న్యూస్)-** పేదలు లేని రాజ్యం కోసం పోరాటాలు చేద్దామని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ పిలుపునిచ్చారు.స్థానిక మంచికంటి భవన్ లో వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి కార్యక్రమం సిపిఎం కొత్తగూడెం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ముందుగా కొమరయ్య చిత్రపటానికి సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు ఏజె రమేష్ పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏజె రమేష్ మాట్లాడుతూ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కీలక పాత్ర పోషించి నైజాములకు వ్యతిరేకంగా ఉద్యమించిన మహోన్నత వ్యక్తి ,తొలి అమరుడు దొడ్డి కొమరయ్య



వారసత్వాన్ని పనికి పుచ్చుకొని భూమి లేని పేదలు ఈ భూమిపై ఉండకూడదు అనేటువంటి లక్ష్యంతో ఆనాటి అమరవీరుల ఆశించిన లక్ష్యానికి అనుగుణంగా ప్రతి ఒక్కరు ఉద్యమించి పేదలు లేని రాజ్యాన్ని తీసుకురావాలన్నారు. నాలుగు వేలమంది అమరులు అశువులు బాసిన చరిత్ర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం అని బానిస వ్యవస్థను రద్దు చేయాలని, దున్నేవాడికే భూమి ఇవ్వాలని, కూడు, గుడ్డ, నివాసం కల్పించాలని జరిగిన మహత్తర పోరాటం నేటి తరానికి వివరించాలన్నారు. నేటి కాంగ్రెస్ పరిపాలనలో పేద వర్గాలకు సంక్షేమ పథకాల అమలు విషయంలో చాలా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని విమర్శించారు. ఆరు గ్యారంటీల అమలు కోసం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇంటింటికి సర్వే నిర్వహించి ప్రజల ఎదుర్కొంటున్న సమస్యలపై పోరాటాలు ఉధృతం చేయాలని పిలుపునిచ్చారు . వీర తెలంగాణ వీరుల ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్ పట్టణ కార్యదర్శు వర్గ సభ్యులు నందిపాటి రమేష్ , జునుమాలా నాగేష్, ఆప్టికట్ల జయశ్రీ, ఆవుల శ్రీరాములు, ఆలేటి శ్రీనివాసాచారి, అన్నవరపు ఇందిరా, నాగకృష్ణం, గడల నరసింహారావు, జయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# కైకొండాయిగూడెం రైల్వే కాలనీ రోడ్ల దుస్థితిని పరిష్కరించండి....

**-రానున్న వర్షాకాలంలో ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా వెంటనే సీసీ రోడ్లు,సైడ్ రైళ్లు నిర్మించండి..**

**-కలెక్టర్ గారు మా మొర ఆలకించండి..రైల్వే కాలనీవాసుల విజ్ఞప్తి.**

**ఖమ్మంసూర్య టౌన్ న్యూస్**

ఖమ్మం పట్టణంలోని పేరుకు నెంబర్ వన్ డివిజన్ అయిన కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ రైల్వే కాలనీలో రోడ్ల దుస్థితి అద్వానంగా ఉంది.గత వర్షాకాలంలో ఈ ప్రాంతంలో నివాసం ఉంటున్నటువంటి ప్రజలు నానారకాలుగా ఇబ్బందులను ఎదుర్కొన్నారు.రానున్న వర్షాకాలం నాటికైనా సిసి రోడ్లు సైడ్ డ్రైన్లు నిర్మాణాలు చేపట్టి తమ ఆరోగ్యాలను కాపాడాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.ఒకపక్క రోడ్ల పరిస్థితి సైడ్ ల పరిస్థితి అధ్వానంగా ఉండటంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్న పరిస్థితుల్లో,రైల్వే కాలనీ మూడో లైన్ లో మరికొన్ని ప్రాంతాలలో విద్యుత్తు స్తంభాలు అతి తక్కువ ఎత్తులో ఉండటంతో చెట్లను పెంచుకునే అవకాశం లేక ఇండ్ల ముందు ఎండ తీవ్రతకు ప్రజలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. పచ్చదనం పరిశుభ్రత తో పాటు పచ్చని చెట్లు ప్రగతికి మెట్లనే నినాదాలు ప్రభుత్వాలు చెప్పుతున్నప్పటికీ కైకొండాయిగూడెం ఒకటో డివిజన్లో మాత్రం గతంలో ఇల్లు నిర్మాణాలు చేపట్టేటప్పుడు సంబంధించినటువంటి బిల్డర్లు ఏర్పాటు చేసినటువంటి కరెంటు స్తంభాలను యధాతధంగా కొనసాగించటం వలన తక్కువ ఎత్తులో స్తంభాలు ఉండి కరెంటు తీగలు చేతికందే పరిస్థితులు ఉండటం వల్ల లక్షలాది రూపాయలు వేచించి ఇండ్లను కొనుగోలు చేసి మరికొందరు ఇండ్లను నిర్మించుకున్న వారికి కనీసం ఇండ్ల ముందు చెట్లు పెంచుకునే దుస్థితి కనిపించడం లేదని తద్వారా ఆక్సిజన్ తీసుకునే పరిస్థితి లేక తీవ్రమైన అనారోగ్యాలకు గురి కావాల్సి వస్తుందని ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.గతంలో అనేకమార్లు ప్రజాప్రతినిధులను అధికారులను ముఖ్య నాయకులను కలిసి ఈ ప్రాంతంలోని ముఖ్యులు ఈ ప్రాంత అభివృద్ధి కోసం రోడ్ల నిర్మాణం కోసం సిసి రోడ్లు అభివృద్ధి కోసం విజ్ఞాపన చేసినప్పటికీనేటి వరకి పరిష్కారం లభించడం లేదని ప్రధానంగా రైల్వే కాలనీవాసులు తమ ఆవేదన వ్యక్త పరుస్తున్నారు.ఈ నేపథ్యంలో ఖమ్మం పట్టణంలోని కైకొండాయిగూడెం ఒకటో డివిజన్ పాలేరు నియోజకవర్గంలో ఉండటం వల్ల రాష్ట్ర రెవిన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రాతినిద్యాం వహిస్తున్నటువంటి ఏరియా కావటంతో ఈ ప్రాంత అభివృద్ధి జరగాలంటే స్వయంగా మంత్రి పొంగిలేటి శ్రీనివాసరెడ్డి ద్వారా మాత్రమే జరగాల్సి ఉంది.అయినప్పటికీ ఎన్ని మార్లు మీడియాలో కానీ పత్రికల్లో కానీ ఈ ప్రాంతంలోని రోడ్లు సిసి రోడ్లు సైట్ ట్రైన్లు ఇతర మౌలిక సదుపాయాల పైన కథనాలు ఇచ్చినప్పటికీ ప్రతినిధులు కానీ అధికారులు కానీ పట్టించుకున్న దాఖలాలు కనిపించడం లేదని ఈ ప్రాంత వాసులు తమ ఆవేదనను వ్యక్తపరుస్తున్నారు.కనీసం ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోయినా మంచి అధికారిగా గుర్తింపు ఉన్నటువంటి ఖమ్మం జిల్లా కలెక్టర్ ఈ ప్రాంతంలో సమస్యలను పట్టించుకోని పరిష్కరించాలని ఈ ప్రాంత వాసులు విజ్ఞప్తి చేస్తున్నారు.గత సంవత్సరం నుండి కూడా ఎంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలు మరికొన్ని రోజుల్లో వర్షాకాలం సమీపిస్తుండటంతో రోడ్ల పరిస్థితి సీసీ రోడ్లు సైడ్ రైన్లు పరిస్థితి అద్వానంగా ఉండటంతో దోమలు బెడదతో పాటు కాలు బయట పెట్టాలంటే ఎట్లా ప్రయాణాలు చేయాలని ఈ ప్రాంతంలో ఎలా నివాసాలు ఉండాలని ప్రజలు తమ ఆవేదనను తెలియజేస్తున్నారు. మారుతున్న ఆధునిక టెక్నాలజీలో కనీసం గ్రామీణ ప్రాంతాల్లో కూడా సిసి రోడ్లు సైడ్ రైన్లు నిర్మాణాలు లేకుండా లేని పరిస్థితుల్లో హైదరాబాదు తర్వాత అత్యంత కీలకమైనటువంటి అభివృద్ధి చెందుతున్నటువంటి ఖమ్మం మహానగరంలో ప్రధానంగా నెంబర్ వన్ డివిజన్ అయినటువంటి కైకొండాయిగూడెం రైల్వే కాలనీలో ప్రధానమైనటువంటి ఒకటో డివిజన్లో దుస్థితి ఈ విధంగా మౌలిక సదుపాయాలతో పాటు రోడ్ల పరిస్థితి సైడ్ రైలు పరిస్థితి ఉండటంతో మంత్రులు ఉన్నతాధికారులు ప్రధానంగా మున్సిపాలిటీ అధికారులు మున్సిపాలిటీ కమిషనర్ ఒక్కసారి ఈ ప్రాంత ప్రజలమొర ను ఆలకించి ఈ ప్రాంతంలో సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేనియెడల రానున్న కాలంలో ఈ ప్రాంత వాసులను సమీకరించి ఆందోళనకు సిద్ధమవుతామని దానికి ప్రతి ఒక్కరు కూడా ఈ ప్రాంతం నుండి ముందుకు రావాలని ఈ ప్రాంత వాసులు కోరుతున్నారు. రానున్నటువంటి ఎన్నికల్లో తమ సమస్యల పరిష్కరించినటువంటి ప్రజాప్రతినిధులకు అధికారులకు ఓటు కోసం వచ్చినప్పుడు తమ ఏంటో తెలియజేస్తామని ఇప్పటికైనా తమ సమస్యలను పరిష్కరించి చిన్నపిల్లలు వృద్ధులు ముసలి వాళ్లు ఉద్యోగులు వ్యాపారులు అనేక వర్గాల ప్రజలు ఏ ప్రాంతంలో నివాసాలు లక్షలాది రూపాయలు పెట్టి ఇండ్లు నిర్మాణాలు చేసుకొని జీవిస్తున్నారు వారు ఆవేదన అర్థం చేసుకొని తక్షణమే ఈ ప్రాంతంలో సమస్యలను పరిష్కరించాలని వారు విజ్ఞాపన చేస్తున్నారు.





## వైరా గురుకుల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన:- కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**వైరాసూర్యమేజర్ న్యూస్:-**

ఖమ్మం జిల్లా వైరా నియోజకవర్గ కేంద్రంలోని టీఎస్ రెసిడెన్షియల్ గురుకుల పాఠశాల ను జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ ఆకస్మిక తనిఖీ చేశారు ఈ సందర్భంగా పాఠశాల లో నిర్మాణం చేపట్టే ఇంటిగ్రేటెడ్ స్కూల్స్ స్థలాన్ని పరిశీలించారు నియోజకవర్గ కేంద్రంలో ఇంటిగ్రేటెడ్ స్కూల్ నిర్మాణం చేపట్టడం వలన ఈ ప్రాంత అన్ని సామాజిక వర్గాలు విద్యార్థులకు కార్పొరేట్ స్థాయిలో విద్యను అందించేందుకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు గురుకుల పాఠశాలలో విద్యార్థుల మౌలిక వసతులు గురించి ప్రిన్సిపాల్ రమాదేవి ని అడిగి తెలుసుకున్నారు విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని కోరారు కలెక్టర్ వెంట ఆర్డీవో తాసిల్దార్ శ్రీనివాసరావు రెవిన్యూ అధికారులు సిబ్బంది గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ రమాదేవి పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## సన్నబియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిన ఏఎంసీ చైర్మన్, తహసిల్దార్

**కల్లూరు ఏప్రిల్4(సూర్య న్యూస్):**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మక ంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండల పరిధి చంద్రుపట్ల గ్రామంలో శు క్రవారం రేషన్ దుకాణం లో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్ చౌదరి, తహసిల్దార్ పులి సాంబశివుడు సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎఎంసి చైర్మన్ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ రాష్ట్ర ప్రభుత్వం పేదలకు ఇస్తున్నటువంటి గొప్ప అవకాశం అని దీన్ని ప్రతి ఒక్కరూ ఉపయో గించు కోవాలని అలాగే ప్రతి కార్యకర్త ప్రభుత్వం పిలుపుని చ్చారు. తహసిల్దార్ మాట్లాడుతూ సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని తెల్ల రేషన్ కార్డ్ లబ్ధిదారుల ందరూ కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుక ోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాటమనేని బాబురావు,తూము నరసింహారావు, ఏఎంసీ డైరెక్టర్ లింగనబోయిన పుల్లారావు,సొసైటీ డైరెక్టర్ పరిగడుపు వెంకటేశ్వర్లు పంచాయతీ కార్యదర్శి లక్ష్మణ్, సిబ్బంది రాజశేఖర్,రమేష్,రేషన్ డీలర్లు తాటి వెంకటేశ్వర్లు పరిగెడుపు రామారావు, పరిగెడుపు బాబురావు,



రాయి నాగేశ్వరరావు కొమ్మినేని శ్రీను, తిప్పారెడ్డి రామ నరసింహారావు, మాగంటి ప్రభాకర్ దుగ్గిరాల సీతారాములు, నెల్లూరు జగదీష్, ఇనప నూరి ముత్తయ్య,ఆముదాల శ్రీను, పైళ పుల్లారావు, గోసు కృష్ణా రావు, జినుగు విజయదాస్ పరిగడుపు వెంకటేశ్వర్లు (కాటా మేస్త్రి) మహేష్ ,బర్రె భారతి రాజా పాగా బాబురావు, యాదాల ముత్తయ్య, బాబు,షేక్ గుమ్ షావలి, వల్లపునేని రవి పాల్గొన్నారు.

## సబ్ స్టేషన్ నిర్మాణంతో నిరంతర విద్యుత్ సరఫరా....

**- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**

**-నేలకొండపల్లి మండలం అనంతనగర్ గ్రామంలో 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్రం పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**



**ఖమ్మం (సూర్య బ్యూరో):**

సబ్ స్టేషన్ నిర్మాణంతో నిరంతర విద్యుత్ సరఫరా బలోపేతం అవుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు.శుక్రవారం మంత్రి నేలకొండపల్లి మండలం అనంతనగర్ లో 2 కోట్ల అంచనా వ్యయంతో నూతనంగా నిర్మించనున్న 33/11 కెవి విద్యుత్ ఉప కేంద్ర పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ రైతులకు, గృహ అవసరాలకు పారిశ్రామిక అవసరాలకు నాణ్యమైన విద్యుత్ తో పాటు, ఎటువంటి కరెంట్ కోతలు లేకుండా ఉండేందుకు సబ్ స్టేషన్ లను మంజూరు చేసినట్లు అన్నారు. రాబోయే కొద్ది రోజుల్లోనే ఈ సబ్ స్టేషన్ నిర్మాణాన్ని పూర్తి చేసుకుని ప్రారంభించుకుంటామని మంత్రి తెలిపారు. రాష్ట్రం అప్పులలో ఉన్నప్పటికీ ఎన్నికల హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని, పేదల కన్నీళ్ళు తుడిచేందుకు పని చేస్తున్నామని అన్నారు. యాసంగిలో పండించిన సన్న వడ్లకు కూడా వానాకాలం లాగా క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు. శ్రీరామ నవమి తర్వాత ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని, మొదటి దశలో బహు పేదలు నిర్మాణం చేసుకొని ఆ పథకాన్ని విజయవంతం చేయాలని కోరారు. రేషన్ కార్డుదారులకు సన్న రకం బియ్యం సరఫరా చేస్తున్నామని, త్వరలో తెల్ల రేషన్ కార్డులు మంజూరు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ సిఇ రాజు చౌహాన్, ఆపరేషన్ సర్కిల్ ఎస్ఇ ఈ. శ్రీనివాస చారి, విద్యుత్ శాఖ డిఇ లు సిహెచ్. నాగేశ్వరరావు, హీరాలాల్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.